


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 110, పేజీలు - 08

సోమవారం, ఆగస్టు 19, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కోల్‌కత్తా ఘటనను సుమోటోగా
# స్వీకరించిన సుప్రీం



### - త్వరలోనే విచారణ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో సంచలనం రేపిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. మంగళవారం (ఆగస్ట్ 20) ఈ కేసు మీద భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు, నిరసనలు పెల్లుబికుతున్న వేళ సర్వోన్నత న్యాయస్థానం ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. అయితే ఈ కేసును సుమోటోగా స్వీకరించాలంటూ ఇద్దరు న్యాయవాదులు సీజేఐకు లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుమోటోగా విచారణకు స్వీకరించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. సుమోటోగా స్వీకరించడం ద్వారా ఘటనపై అధికారికంగా ఎలాంటి పిటిషన్ దాఖలు కాకుండానే న్యాయస్థానం సొంతంగా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది. మరోవైపు ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న వైద్య సిబ్బంది తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో

6లో ▶

## సీఎల్పీ భేటీలో అభిషేక్ మను
## సింఘ్వీ అభ్యర్థిత్వానికి ఆమోదం

### - నేడు నామినేషన్ దాఖలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించిన అభిషేక్ మను సింఘ్వీ హైదరాబాద్ కు విచ్చేశారు. అనంతరం ఆదివారం సాయంత్రం నగరంలోని గచ్చిబౌలిలోని షెర్టాన్ హొటల్‌లో సీఎల్పీ సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ఆమోదించినందుకు ఏఐసీసీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ తీర్మానం చేసింది. అభిషేక్

6లో ▶



# బీఆర్ఎస్ శాండ్ విచ్ అయిందా.?




### - బీజేపీ కాంగ్రెస్ విలీన వ్యాఖ్యల మధ్యలో నాలుగుతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎలాంటి పార్టీ ఎలా అయిపోయింది మరి. బొత్తిగా పట్టింపు లేకుండా ఎవరికి తోచిన కామెంట్స్ వారు చేస్తున్నారు. బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తుని ఆ పార్టీ అభిప్రాయాలతో ప్రమేయం లేకుండానే వేరే పార్టీలు నిర్ణయం చేస్తున్నారు. పైగా ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో కూడా చూసి మరీ వారే ఇచ్చేస్తున్నారు. బీఆర్ఎస్ రాజకీయ ప్రస్థానంలో చూస్తే ఇవి చాలా చేదు రోజులుగానే చెప్పాలని అంటున్నారు. ఒక వైపు కాంగ్రెస్ మరో వైపు బీజేపీ బీఆర్ఎస్ తో చెలగాటమాడుతున్నాయి. ఈ మధ్యన పడి సాండ్ విచ్ మాదిరిగా బీఆర్ఎస్ నలిగిపోతోంది. బీఆర్ఎస్ ని కాంగ్రెస్ లో విలీనం చేస్తూ బీజేపీ నేతలు జోస్యం చెబుతూంటే లేదు బీజేపీలోనే బీఆర్ఎస్ విలీనం అని కాంగ్రెస్ నేతలు బల్ల గుద్దుతున్నారు. ఇక్కడ కామన్ పాయింట్ ఏంటి అంటే విలీనం అన్న మాటే. అంటే బీఆర్ఎస్ విలీనం తప్పదని రెండు జాతీయ పార్టీలు తేల్చేశాయన్న మాట. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటి నుంచి బయటకు రాకపోవడం, గత ఆరు నెలలుగా ఆయన కుమార్తె కవిత జైలులో ఉండడం, కేటీఆర్ హరీష్ రావులు పార్టీని ముందుకు నడిపించ లేకపోవడం బీఆర్ఎస్ నుంచి నేతలు ఎమ్మెల్యేలు ఇతర పార్టీల వైపు చూడడంతో పాటు ఆ పార్టీకి ఉన్న అనివార్యతను పసిగట్టి లేదా ఊహించి ఈ విధంగా విలీనం ప్రస్తావనను తెర మీదకు తెస్తున్నారు అని అంటున్నారు. కావాలని చేస్తున్నారా లేక వ్యూహాత్మకంగా చేస్తున్నారా లేక బీఆర్ఎస్ ని బదనాం చేయడం ద్వారా ఆ పార్టీ క్యాడర్ ని డీ మోరలైజ్ చేయడానికి చేస్తున్నారా అన్నది అయితే అర్థం కావడం లేదు కానీ బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ బీజేపీ ల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఒకరు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. మరొకరు తెలంగాణాలో అధికారం చలాయిస్తున్నారు. దాంతో ఈ రెండు బలమైన అధికార పార్టీలతో ఒకే సమయంలో పోరాడడం బీఆర్ఎస్ కి కత్తి మీద సాముగా మారుతోంది. వ్యూహాలు అన్నీ ఊటబావిలో ఊట ఎండిపోయిన చందాన ఆవిరి అయిన సందర్భంలో బీఆర్ఎస్ చాలా సార్లు చేష్టలుడిగి చూస్తోంది. నిజంగా బీఆర్ఎస్ విలీనం అంటూ గత కొన్నాళ్ళుగా అదే పనిగా ప్రచారం సాగుతున్నా ఆ పార్టీ ఏమీ చేయలేని పరిస్థితులలోకి నెట్టబడింది అంటే కనుక బీఆర్ఎస్ కచ్చితంగా సాండ్ విచ్ గానే మిగిలింది అని అంటున్నారు.

ఒకే రోజు రెండు జాతీయ పార్టీలు అందులో ఇద్దరు ప్రముఖ నేతలు బీఆర్ఎస్ విలీనం అంటూ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేపుతున్నాయి. అదే సమయంలో క్యాడర్ లో సైతం కొత్త డౌట్లు తెచ్చి పెడుతున్నాయి. అదే విధంగా తెలంగాణా సమాజంలోనూ సరికొత్త చర్చకు కారణమవుతున్నాయి. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అన్నది ఎవరో కాదు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి ఆయన చెప్పిన టైం ప్లేస్ కనుక చూస్తే ఢిల్లీ నుంచే ఈ స్టేట్మెంట్ ఇచ్చారు. ఇక మరొకరు బీజేపీకి చెందిన కీలక నేత కేంద్ర మంత్రి బండి సంజయ్. ఆయన బీఆర్ఎస్ వెళ్ళి కాంగ్రెస్ లో కలుస్తుందని తనదైన జోస్యం వదిలారు. అటు రేవంత్ రెడ్డి కానీ ఇటు బండి సంజయ్ కానీ బీఆర్ఎస్ ఎందుకు విలీనం అవుతుంది దానికి గల నేపథ్యాలు అనివార్యతలు కూడా చెబుతూ లాజిక్ కి అందేలాగానే కామెంట్స్ చేశారు. దాంతోనే తెలంగాణా ప్రజలలో సైతం కొత్త సందేహాలు పుట్టుకుని వస్తున్నాయి.

ఈ ఇద్దరిలో ఎవరిని నమ్మాలి అన్నదే ప్రజలకు కలుగుతున్న ధర్మ సందేహం. నిప్పు లేనిదే పొగ రాదు అని అంటారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ విలీనం మీద అదే పనిగా ప్రచారం సాగుతోంది అంటే ఏదో తెర వెనక జరుగుతోంది అని నమ్మే వారూ ఎక్కువగానే ఉన్నారు. నిజంగా అదే జరుగుతుందా బీఆర్ఎస్ విలీనం తప్పదా అన్నదే ప్రజలకు పట్టుకున్న డౌట్. బీఆర్ఎస్ అయితే సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం కానీ విలీనం ఎందుకు చేస్తామని అంటోంది. చూద్దాం మరి ఏమి జరుగుతుందో.

## పద్మ అవార్డు గ్రహీతలైన డాక్టర్లు ప్రధాని మోదీకి లేఖ

### - డిమాండ్లు ఇవే



## మంకీపాక్స్‌పై అప్రమత్తమైన కేంద్రం

### - డబ్ల్యూహెచ్‌వో హెచ్చరికలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ ఆరోగ్య సంస్థ మంకీపాక్స్ పై హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. డబ్ల్యూహెచ్‌వో హెచ్చరికల కారణంగా భారత్ సైతం మంకీపాక్స్ వ్యాధిపై అప్రమత్తమైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలతో ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ డా. పీకే మిశ్రా నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌పై

6లో ▶

## శ్రీసిటీ పర్యటనకు
# చంద్రబాబు

### - ఒకే రోజు 15 పరిశ్రమలు ప్రారంభం




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో సోమవారం పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు పరిశ్రమలను ఆయన ప్రారంభించనున్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు వెళుతున్నారు. ఒకవైపు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు విషయంలో కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూనే మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు పురోగతి, పారిశ్రామికవేత్తలకు అందించాల్సిన సహాయ, సహకారాలు వంటి అంశాలపైనా దృష్టి సారించారు. సోమవారం శ్రీ సిటీలో పర్యటించనున్న చంద్రబాబు నాయుడు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం 15 సంస్థల కార్యకలాపాలను ప్రారంభించడంతోపాటు మరో ఏడు సంస్థలకు శంకుస్థాపన

6లో ▶

## సంక్షేమ పథకాలపై తాజా నిర్ణయం

### - కూటమి ప్రభుత్వ నేతల ఆలోచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ తో పాలన చేస్తున్న ప్రభుత్వం తాజాగా పూర్తి స్థాయి బడ్జెట్ వైపు కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా కీలక శాఖలతో సమీక్షలు నిర్వహిస్తోంది. వచ్చే నెలాఖరులో బడ్జెట్ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. ఇదే సమయంలో ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలు దిశగానూ తాజాగా కూటమి నేతలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

**బడ్జెట్ కసరత్తు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు

6లో ▶

## రాహుల్, ఖర్గేలకు
# కేటీఆర్ లేఖ

### - రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ పేరుతో రాహుల్ గాంధీ మోసం చేశారని విమర్శిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి లేఖ రాశారు. తెలంగాణలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరపున ఈ లేఖ రాస్తున్నానని కేటీఆర్ తెలిపారు. సీఎం చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఈ లేఖలో పొందుపరిచారు. "మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్వాకం వలన ధగా పడిన లక్షలాది మంది

6లో ▶

## హైదరాబాద్ అభివృద్ధిలో
# రాజుల పాత్ర



### - ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలన్న సీఎం

### - క్షత్రియ అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి

### - ఆర్జీవీ తనకు మంత్రి మిత్రుడన్న రేవంత్


### - ప్రభాస్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రామ్ గోపాల్ వర్మ నాకు మంచి మిత్రుడు.. ప్రభాస్ ఉన్న గుణం కూడా అదే అంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లో క్షత్రియ సేవా సమితి నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఆ సమాజిక వర్గంలో ఉన్నతస్థాయికి చేరుకున్న వారిపై ప్రశంసలు కురిపించారు. విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరంటూ కొనియాడారు. కష్టపడే గుణం వల్లే క్షత్రియులు ఏ రంగంలో అయినా సక్సెస్ అవుతారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కృష్ణంరాజు, ప్రభాస్, రామ్ గోపాల్ వర్మ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటంలో బోసురాజు కీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చాలా మంది తనకంటే గొప్పవాళ్లు వేదిక ముందు వినయంగా ఉన్నారని అదీ క్షత్రియుల గొప్పతనమని చెప్పుకొచ్చారు. కొంపల్లిని పెద్ద నగరంగా చేసింది రాజులేనని పేర్కొన్నారు. మీడియాలో కూడా రాజులే రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఏ రంగంలో అడుగు పెట్టినా వారికి ఉన్న నిబద్ధత, కష్టపడేతత్వంతో రాణిస్తారని వివరించారు.మరోవైపు కృష్ణంరాజు పేరు లేకుండా తెలుగు సినిమా గురించి

6లో ▶

## బీఆర్ఎస్సే బీజేపీలో
# విలీనమా.?

### - కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరెత్తితేనే ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని, కేసీఆర్ పార్టీని బీజేపీలో విలీనం చేసినా తమకు ఏ ప్రయోజనం ఉండదన్నారు. హైదరాబాద్ కోఠిలో మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. అవినీతి, కుటుంబ పార్టీలకు

6లో ▶

## వైసీపీ సీనియర్ల
# బాధ్యతల్లో మార్పులు

### - జగన్ కసరత్తు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీలో సమూళ ప్రక్షాళన దిశగా నిర్ణయాలు జరగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ జిల్లాల వారీగా అవసరమైన మార్పుల పైన


6లో ▶

## నేతాజీ సుభాష్ చంద్రబోస్
# భావి తరాలకు ఆదర్శం
**- డాక్టర్ దాసి నాగరాజు**



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావి తరాలకు ఎంతో ఆదర్శనీయుడని, అయన స్థాపించిన ఆజాద్ హింద్ పౌజ్ ద్వారా సాగించిన ఉద్యమమే దేశ స్వాతంత్ర్యానికి కారణమైందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి దాసి నాగరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి కారణం గాంధీజీ ఒక్కరే మాత్రమే కాదని, అనేక మంది స్వాతంత్ర సమరయోధులు వారి త్యాగాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. గాంధీజీ అహింస మార్గాన్ని ఎంచుకుంటే సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటాన్ని సాగించారన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి సకల సుఖాలను వదిలేసి భారతదేశ స్వాతంత్రం కోసం అర్నిశలు పాటుపడిన గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, కారుణ్య సొసైటీ కార్యకర్తలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ 374వ
# జయంతి వేడుకలు
**- మాజీ ఎంపీపీ ఆరేళ్లి దేవక్క - కొమరయ్య గౌడ్.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో గీతా కార్మిక సొసైటీ కార్మికుల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 374 వ జయంతి సందర్భంగా జిల్లా సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా సెక్రెటరీ ఆరెల్లి కొమురయ్య గౌడ్,అసంఘటిత కార్మిక రామగిరి మండల సంఘం అధ్యక్షులు గుర్త శంకరన్న యాదవ్,గొట్టుముక్కుల మల్లేష్ గౌడ్ మార్క హరీష్ గౌడ్,సింగిరెడ్డి పల్లె గీతా కార్మిక సొసైటీ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఆరేళ్లి దేవక్క – కొమరయ్య గౌడ్ గారు మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో నివాళులర్పించడం జరిగిందన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు.పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు.బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారూ.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గౌడ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి
**- స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణశ్రీ**



**మంథని ( ప్రశ్న న్యూస్)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణశ్రీ ఘన నివాళులు అర్పించారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని అడిషనల్ కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు బాలసాని వెంకటేశం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో . క్యాంపు కార్యాలయంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎరుకల ప్రవీణ్, గోటికర్ కిషన్ జి, ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆ మహావీరుడికి నివాళి అర్పించారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేదప్రజలను సంఘటితం చేసి, రాజకీయ-సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న చరితం అసామాన్యమైనదని నాయకులు కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తితో ముందుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దొరగోర్ల శ్రీనివాస్, మంథని సురేష్, సాదుల శ్రీకాంత్, రోడ్డ రాజేశ్వర్,అక్కాపాక సాది, భూగోండ రవి, రేపాక శ్రీను, అప్పల కుమార్, ఎరుకల సురేష్, చంద్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి బహుజన పోరాట యోధుడు
# సర్వాయి పాపన్న గౌడ్
**- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియపూర్ అల్విన్ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,నియోజకవర్గ నాయకులతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న గారు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని,వారి కృషిని,పోషించిన చారిత్రక పాత్రను కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని,స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత,బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ,రాష్ట్రంలో అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్,మూల వెంకటేష్ గౌడ్,కనకమామిడీ నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రచమల్ల వెంకటేష్ గౌడ్,యాదగిరి గౌడ్,కరుణాకర్ గౌడ్,పుట్టా వినయ్ కుమార్ గౌడ్,ఏకాంత్ గౌడ్,నాగులు గౌడ్,సురేష్ గౌడ్,కూన సత్యం గౌడ్,రక్తపు శ్రవణ్ గౌడ్,మూల అనిల్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి,నవీన్ రెడ్డి,యల్లమంచి ఉదయ్ కుమర్,రామచందర్ గౌడ్,రవి కుమార్ గౌడ్,రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ గౌడ్, మహిళలు కల్పన గౌడ్,శిరీష సత్తుర్,మహాలక్ష్మి, శ్రావణి,స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదు ఎంపీ



పోలవరం( ప్రశ్న న్యూస్) ధవళేశ్వరంలోని పోలవరం కుడి కాలువ భూసేకరణ కార్యాలయంలో ఫైలు దగ్ధం ఘటనపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరా తీశారు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఇలాంటివి పునారావృతం కాకుండా బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్పీ ని ఆదేశించారు దోస్తులే ఎంతటి వారైనా వదిలి ప్రసక్తి లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

## మహంకాళి దేవాలయ
# ఉద్యోగి కేశవరెడ్డి అవినీతి
**- భక్తులు ఇచ్చిన సామాగ్రిని ప్రత్యేకంగా దాచుకున్న వైనం**

**- అభిషేకం కోసం ఇచ్చిన రాగి చెంబులు స్టీల్ సామాగ్రి స్వాహా**



**నాచారం (ప్రశ్న న్యూస్)** నాచారంలోని శ్రీ మహంకాళి సహిత మహాకాళేశ్వర దేవాలయ ఉద్యోగి కేశవరెడ్డి తన ఉద్యోగం పట్ల పూర్తి నిర్లక్షంగా వ్యవహరించాలని అదే కాకుండా భక్తులకు ఇవ్వవలసిన సౌకర్యాలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసరని భక్తులు ఆరోపిస్తున్నారు. బదిలీపై వెళ్లిన ఆయన పూర్తి పత్రాలు, గదుల తాళాలు ఇవ్వకుండా రోజులు గడిపేయడం పట్ల ఆలయ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానితో డూప్లికేట్ తాళం ద్వారా ఒక గదిని ఓపెన్ చేసి చూస్తే కొంత సామాగ్రి దొరకడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆయన భద్రపరచుకున్న గదిలో రాగి చెంబులు కొబ్బరికాయలు, స్టీల్ గిన్నెలు, పూజ సామాగ్రి లభించడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు శివునికి అభిషేకం కోసం రాగి చెంబులు ఏర్పాటు చేస్తే దాదాపు 50 రాగి చెంబులను ఆయన దాచి పెట్టుకోవడం ఏమిటని అదేవిధంగా కొబ్బరికాయలు స్టీల్ పాత్రలు పూజ సామాగ్రి సైతం దాచి పెట్టుకోవడం వెనుక అంతర్యం ఏమిటని ఆయన దొంగలించి దాసిపెట్టుకోవడం ఎందుకని భక్తులు మండిపడుతున్నారు. ఇదే కాకుండా బుక్కులు అప్పగించకపోవడం వెనుక ఎంత స్థాయిలో అవినీతి జరిగిందో దేవాదాయ శాఖ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ చేసి ఆయన పై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## కాషాయ పార్టీలో చంపై సోరెన్ చేరికపై జారండ్ పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

జారండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. జేఎంఎం నేత చంపై సోరెన్ బీజేపీలో చేరుతున్నారనే ప్రచారం ఊపందుకుంది. పాలక జేఎంఎంలో చీలిక అనివార్యమవుతుందని కాషాయ నేతలు ఆశిస్తున్నారు. అయితే చంపై సోరెన్ బీజేపీలో చేరిక వార్తలపై జారండ్ పీసీసీ చీఫ్ కేశవ్ మహతో కమలేష్ స్పందించారు. తమకు అలాంటి సమాచారం ఏమీ లేదని అన్నారు. చంపై సోరెన్ తన కూతురును కలిసేందుకే ఢిల్లీ వచ్చారని తమకు సమాచారం ఉందని, ఆయన కాషాయ పార్టీలో చేరతారనే ప్రచారమంతా కేవలం వదంతులేనని వ్యాఖ్యానించారు. చంపై సోరెన్ తదుపరి అడుగులు కాషాయ కూటమి దిశగా ఉండే అవకాశం లేదని అన్నారు కాగా, జారండ్ మాజీ ముఖ్యమంత్రి, జారండ్ ముక్తి మోర్చా సీనియర్ నేత చంపై సోరెన్ తనఎక్స్ ప్రొఫైల్ నుంచి జేఎంఎం పేరును తొలగించడంతో ఆయన కాషాయ పార్టీలో చేరబోతున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తనను రాజీనామా చేయించి హేమంత్ సోరెన్ తిరిగి సీఎం పగ్గాలు చేపట్టడంతో పార్టీ అధిష్టానంపై ఆయన కినుక వహించారు. హైకమాండ్‌పై ఆగ్రహంతో ఆయన బీజేపీకి చేరువకానున్నారనే ప్రచారం సాగుతోంది.

# పోలవరం ఫైళ్లు దగ్ధం కేసులో నలుగురు ఉద్యోగులపై వేటు

**- ఇద్దరికి షోకాజ్ నోటీసులు**

ధవళేశ్వరం(ప్రశ్న న్యూస్) అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో ఫైళ్లు దగ్ధం తరువాత తూర్పుగోదావరి జిల్లాలోనే అలాంటి సీన్ రిపీట్ అయింది. టీటీడీలోనూ కొన్ని ఫైళ్లు కాలిపోయిన ఘటన సైతం సంచలనంగా మారింది. ధవళేశ్వరంలోని ఇరిగేషన్ కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లు దగ్ధం కేసులో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్లు నూకరాజు, కారం బేబీలతో పాటు స్పెషల్ ఆర్ఐ కళాజ్యోతి, సబార్డినేట్ రాజశేఖర్‌ను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి సస్పెండ్ చేశారు. దాంతోపాటుగా డిప్యూటీ తహసీల్దార్లు ఎ. సత్యదేవి, ఎ. కుమారిలకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా ఆఫీసు కాగితాలు దహనం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు.

### పోలవరం ప్రాజెక్టు ఫైళ్లు దగ్ధం

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం వద్ద కొన్ని ఫైళ్లు కాలిపోయి కనిపించగా పోలీసులకు, అధికారులకు కొందరు సమాచారం అందించారు. కొందరు ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి వెళ్లి శనివారం నాడు పరిశీలించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ భూసేకరణ విభాగానికి సంబంధించిన ఫైళ్లు అని తెలుస్తోంది. అయితే ఆఫీసు గేటు బయట సిబ్బంది కొన్ని ఫైళ్లను కాల్చేశారు. విషయం ప్రచారం కావడంతో సగం కాలిన మిగతా ఫైళ్లను సిబ్బంది మళ్లీ లోపలకు తరలించారు. ఓవైపు ఉన్నతాధికారుల అనుమతి తీసుకోలేదు, మరోవైపు వారంతా సెలవులో ఉన్నప్పుడు ఇది జరిగింది. ఆ ఫైళ్లను ఆఫీసు గేటు బయట వేసి కాల్చివేసిన స్వీపర్ విశాఖ వెళ్లిపోవడంతో అధికార కూటమి నేతల అనుమానాలు వ్యక్తం చేశారు.



### శాఖ పరమైన విచారణ చేపడతామన్న కలెక్టర్

సమగ్ర శాఖా పరమైన విచారణ చేపడతామని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఈ ఘటనతో ధవలేశ్వరం పోలీస్ స్టేషన్లో డిప్యూటీ కలెక్టర్ కె వేదవల్లి ఫిర్యాదు చేశారు. పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 211/2024 ఎఫ్ ఐ ఆర్ గా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు పోలీసు స్టేషన్ లో 326 (ఎఫ్) రీడ్ విత్ 3(5) భారతీయ న్యాయ సమ్మత చట్టం, సెక్షన్ 4 ఆఫ్ ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చట్టం 1984 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫైళ్లు దగ్ధంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు, శాఖ పరంగా కూడా విచారణ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# స్వచ్ఛ్ బయోతో ఒప్పందంపై క్లారిటీ

**- అసలు విషయం చెప్పేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**- స్వచ్ఛ్ బయోకు ప్రయోజనం కల్పించే హామీని ఇవ్వలేదన్న మంత్రి**

**- కేవలం జెనరిక్ ఎంవోయూ మాత్రమేనని చేసుకున్నామని స్పష్టం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్ద పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. సుమారు 36 వేల కోట్లకు పైగా పెట్టుబడులు, 31 వేల ఉద్యోగాలు రానున్నట్టు సీఎంవో ప్రకటించింది. అయితే ఈ పర్యటనలో భాగంగా అమెరికాలో పలు కంపెనీలతో చర్చలు జరిపిన బృందం సీఎం రేవంత్ రెడ్డి సోదరునికి సంబంధించిన సంస్థతో ఒప్పందం చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. “స్వచ్ఛ్ బయో” సంస్థ హైదరాబాద్‌లో 1000 కోట్ల పెట్టుబుడులు పెట్టేందుకు ఒప్పందం చేసుకుందని వార్తలు వచ్చాయి. దీంతో రేవంత్ రెడ్డి పర్యటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాగా ఈ స్వచ్ఛ్ బయో సంస్థతో ఒప్పందం విషయంపై మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. స్వచ్ఛ్ బయో కంపెనీకి ప్రయోజనం కల్పించే ఎలాంటి హామీని తాము ఇవ్వలేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తాము సంతకం చేసింది కేవలం జెనరిక్ ఎంవోయూ మాత్రమేనని అసలు విషయం చెప్పేశారు. శనివారం రోజున సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విదేశీ పర్యటనకు సంబంధించిన వివరాలను మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ క్రమంలోనే స్వచ్ఛ్ బయో సంస్థ గురించి మాట్లాటిన మంత్రి ఆ సంస్థ ఇటీవల ఏర్పడి ఉండొచ్చు కానీ అది సుగనిత్ రెన్యూవబుల్స్‌తో అధికారిక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని తెలిపారు. అయితే 9 రోజుల తమ విదేశీ పర్యటన విజయవంతమైందని 25 కంపెనీలతో 36 వేల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయని మంత్రి పేర్కొన్నారు.అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ బృందంతో స్వచ్ఛ్ బయో కంపెనీ ఛైర్ పర్సన్ ప్రవీణ్ పరిపాటి చర్చలు జరిపారు. బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ అయిన స్వచ్ఛ్ బయో తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడిందని త్వరలోనే తెలంగాణలో సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్ నెలకొల్పనుందని తెలిపారు. మొదటి దశలో దాదాపు 1000 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మించనున్నట్టు స్పష్టం చేశారు. అయితే ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా 250 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని కూడా తెలిపారు. మరోవైపు స్వచ్ఛ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న సుగనిత్ బయో రెన్యువబుల్స్ కంపెనీ బయోమాస్, సెల్యులోజ్ నుంచి జీవ ఇంధనాలు,జీవ రసాయనాలను ఉత్పత్తి చేసే పేటేంట్ పొందటంతో పాటు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి



చేసిందని తెలిపారు. ఈ కంపెనీ పెట్టుబడులు రాష్ట్రంలో సుస్థిరమైన, పర్యావరణ అనుకూలమైన వృద్ధికి దోహదపడనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ వికేంద్రీకృత అభివృద్ధి దృక్పథం తమను ఆకట్టుకుందని కంపెనీ ఛైర్మన్ ప్రవీణ్ పరిపాటి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటం తమకు ఆనందంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని బయో ఫ్యూయల్స్ హబ్‌గా మార్చాలనే తమ ఆలోచనలను అధికారులతో పంచుకున్నారు.

ప్రజాప్రశ్న




## అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఎడ్ల నీతిష్ కుమార్ నియామకం



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఏ.ఐ.ఏ.వై.యస్ రాష్ట్ర కమిటీ సమావేశం నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడకు చెందిన ఎడ్ల నితీష్ కుమార్ ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, నితీష్ కుమార్ కు అందజేశారు. అనంతరం నితీష్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో సంఘాన్ని బలోపేతం చేస్తూ దళితుల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.ప్రమోదుకుమార్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు యస్.వినయ్ కుమార్, నరేష్, ప్రభుదాస్, శంకర్, ఫణింద్ర, కర్కమహేష్, జి.భరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**- కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్.**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి సందర్భంగా పటేల్ శ్రీకాంత్ గౌడ్, పులి శివ గౌడ్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా . సత్యం శ్రీరంగం పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మాభిమానం కోసం, అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన వీరుడని, రాచరికపు వ్యవస్థలో శిస్తు కట్టించుకుని అణిచేయడమే తప్ప పరిపాలన అంటే ఏంటో తెలియని చీకటి రోజుల్లో అట్టడుగు వర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడని అని అన్నారు,ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకాలకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టిన ఘనుడని అన్నారు. పాపన్న జాతికో, కులానికో పరిమితం కాదని, సమాజం కోసం పాటుపడిన మహనీయుడని, అలంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లా క్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మణ్, సంజీవ్, శేఖర్ గజానంద్, దయానంద్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, సదానందం గౌడ్, దండు రవి, కూన సత్యం గౌడ్, కూన రవీందర్ గౌడ్, రాము గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మధు మోహన్, మరియు పెద్ద ఎత్తున గౌడ సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

**- ఘనంగా నివాళులు అర్పించిన డివైఎఫ్ఐ**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) బాలానగర్ మండల కమిటి ఆధ్వర్యంలో భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు నగేష్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఔరంగజేబు, మొగలాయ్ లను ఎదిరించి వారితో యుద్ధం గెలిచి గొల్కొండ కోట ఖిల్లాపై బహుజన జెండా ఎగురవేసిన గొప్ప విప్లవ యోధుడని కొనియాడారు. నేటి బహుజన సమాజం ప్రజాస్వామ్య యుద్ధం చేసి మళ్ళీ రాజ్యాధికారం సాధించడమే సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే నిజమైన నివాళని, నేటి యువత పాపన్నను కుల, మతాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకోలని ఆయన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అభిలాష్, రవి కాంత్, నాగ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**- కూకట్ పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి కృష్ణ**




కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కోల్ కతా లోని అర్జీ కార్ హాస్పటల్ లో మహిళా జూనియర్ వైదురాలి హత్యాచార ఘటన పై కూకట్ పల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ నుండి శ్రీశ్రీ నగర్ సిపిఐ కార్యాలయం వరకు ఘనసను ఖండిస్తూ ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సిపిఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్, కోల్ కతా లోని అర్జీ కార్ హాస్పటల్ లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన యావత్ దేశాన్నే దిగ్భ్రాంతికి గురి చేసింద న్నారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి ని గుర్తుచేశారు. ఈ ఘటనపై జ్యూడిషియల్ విచారణ జరిపి నిందుతుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మనోచారి, సిహెచ్.బాలయ్య, ఉమారాణి, చంద్రమ్మ, జి. రాములు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ సబ్ డివిజన్ పరిధిలో హాష్ ఆయిల్ విక్రయిస్తున వ్యక్తి అరెస్ట్

**- యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసుల సంయుక్త ఆపరేషన్**

**- రూ. 10లక్షల 33వేలు విలువ గల హాష్ ఆయిల్ స్వాధీనం**

**-బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడి**




కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ యాం టీ నార్కోటిక్స్ బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో రూ.10లక్షల 33 వేలు విలువ గల 1292 గ్రాముల హాష్ ఆయిల్ (258 బాటిల్స్)ను స్వాదీనం పరుచుకుని నిందితులను రిమాండ్ కు తరలించామని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సురేష్ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత రెండేళ్ల నుంచి అరకులో తక్కువ ధరకు హాష్ ఆయిల్ను కొనుగోలు చేసి, హైదారాబాద్ కు తీసుకొచ్చి ఎక్కువ ధరకు అమ్ముతు న్నాడు యూసుఫ్ గూడ కు చెందిన సింహాచలం నిందుతుడు వద్ద నుండి యూసఫ్ గూడకు చెందిన షిండే సాయి చరణ్, బన్నీ ఉదయ్ భాను, అమీర్ పేట్ కు తీసుకువచ్చి రాపర్తి ఉదయ్, ఉప్పల్కు చెందిన వికాస్ అనే నలుగురు కొనుగోలు దారులను గుర్తించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆల్ల సింహాచలంతో పాటు మచేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం మనం చూశాం. ఈ విపత్తుకు అనేక కుటుంబాలు బయ్యాయి. యువత విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని మరియు పోలీసులను సంప్రదించడానికి లేదా పోలీసులకు స మాచారం అందించడానికి సంకోచించకుండా ఉండాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, హైదరాబాద్ నుంచి యువతకు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, డ్రగ్ ఫ్రీ నగరానికి కృషి చేసేందుకు ఫోన్ 30.8712671111 లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కె. సురేష్ కుమార్ డిసిపి సీతారాం, ఎస్పీ, శ్రీధర్, డీఎస్పీ, ఏసీపీ హనుమంత్ రావు, ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కానిస్టేబుళ్లు వెంకటేష్, మరియు సిబ్బందితో పాటు పోలీసులు ఏడుగురు డ్రగ్ సప్లేయర్స్ పరారీలో ఉన్నారని గుర్తించామని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు. ఇటీవలి కాలంలో అనేక మంది యువకు లు, విద్యార్థులు డ్రగ్సు అలవాటు పడడం, నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

## శ్రీసిటీ లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్





నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) తిరుపతి జిల్లా శ్రీసిటీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 19 న శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో శ్రీసిటీ లో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, పర్యటన ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీసిటీ సెజ్ నందు 8 పరిశ్రమలకు భూమి పూజ, 16 పరిశ్రమల ప్రారంభానికి, 5 పరిశ్రమలకు ఎంఓయులు చేపట్టనున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా హెలిపాడ్ నుండి పరిశ్రమలు ప్రారంభించు బిజినెస్ సెంటర్ వద్ద వరకు ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి, హెలిప్యాడ్ ఏర్పాట్లు, అక్కడ షేడ్, భద్రత ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి సోమవారంఉదయం 11.30 గం లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుండి హెలికాప్టర్ లో 11.40 గం లకు బయలుదేరి శ్రీ సిటీ సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ఉదయం 11.55 గం.ల కు చేరుకుంటారనీ, అక్కడి నుండి ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన శ్రీసిటీ లోని బిజినెస్ సెంటర్ కు మధ్యాహ్నం 12.10 గం.లకు చేరుకుని 2.30 గం. ల వరకు బిజినెస్ సెంటర్ నందు పలు పరిశ్రమలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేసి పలువురు పరిశ్రమల సిఈఓ లతో సమావేశంలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 2.40 గం. లకు శ్రీసిటీ హెలిప్యాడ్ నుండి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయం 2.55 గం.లకు చేరుకుని తిరుగు ప్రయాణం కానున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్ శ్రీ సిటీలో జరుగుతున్న పలు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు కులశేఖర్, రాజేంద్ర, ఆర్డీఓ కిరణ్ కుమార్, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మధుసూధన్ రావు, శ్రీసిటీ ప్రతినిధులు పీ. ముకుంద రెడ్డి రెసిడెంట్ డైరెక్టర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల కోసం పాటుపడదాం: వేములకొండ వెంకన్న గౌడ్

**- బహుజన రాజ్యాధికారం సాధించాలి**

**- గోల్కొండ ఖిలాపై విజయకేతనం ఎగరవేసిన వీరుడు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస చారి, విచ్చేసి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామంతపూర్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి వేములకొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తెలుగు తేజం, గోల్కొండ కోటపై మొగులాయిల పెత్తనాన్ని దిక్కరించిన దిశాలి, ఔరంగజేబుకి ముచ్చెముటలు పట్టించిన బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు, పేదల పాలిట ఆపద్బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గోల్కొండ ఖిల్లా పై విజయకేతనం ఎగరవేయడమే లక్ష్యంగా తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జనహృదయంలో అతనొక సర్దార్ అని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ జిల్లా ఖిలాషాపురం గ్రామంలో ఒక సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించి, బహుజన కులాల అందరితో సన్నిహితంగా ఉండేవాడని, చాకలి సర్వన్న, మంగల మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్ వీరంతా ఆయన ప్రధాన అనుచరులని, 12 మందితో మొదలైన ఆ పోరాటం 12 వేల సైన్యంగా అవతరించిందన్నారు. అమ్మ తాటి చెట్టు ఎక్కను, లొట్టి పట్టను గోల్కొండ పాలన పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం అని తల్లికి ఇచ్చిన మాట ప్రకారం గోల్కొండ కోటపై దండయాత్ర చేసి గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించిన గొప్ప వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఇలాంటి బహుజన ఉద్యమనాయకుడు ఐన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను, ఈ తరం బహుజనులంతా ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యస్థాపన లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ గౌడ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్,కోశాధికారి శంకరయ్య గౌడ్, వేములకొండ సోమశేఖర్ గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, కున్నూరు యాదగిరి గౌడ్, ఆనంద్ గౌడ్, పచ్చిమట్ల అనిల్ గౌడ్, గోడిశాల నరేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, మహేందర్ గౌడ్, వినయ్ గౌడ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్,నారాయణ గౌడ్, నేమూరి శ్రీకాంత్ గౌడ్,వెంకట్ రెడ్డి నగర్ నాయకులు డాక్టర్ బి. వి.చారి, పారుపల్లి హనుమంతరావు అరుణ్ కుమార్,ఎల్లా చారి, నారాయణదాసు, ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.


## నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావి తరాలకు ఆదర్శం

**- డాక్టర్ దాసి నాగరాజు**



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావి తరాలకు ఎంతో ఆదర్శనీయుడని, అయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా సాగించిన ఉద్యమమే దేశ స్వాతంత్ర్యానికి కారణమైందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి దాసి నాగరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి కారణం గాంధీజీ ఒక్కరే మాత్రమే కాదని, అనేక మంది స్వాతంత్ర సమరయోధులు వారి త్యాగాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. గాంధీజీ అహింస మార్గాన్ని ఎంచుకుంటే సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటాన్ని సాగించారన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి సకల సుఖాలను వదిలేసి భారతదేశ స్వాతంత్రం కోసం అర్నిశలు పాటుపడిన గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, కారుణ్య సొసైటీ కార్యకర్తలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాకు సీఎం చంద్రబాబు శ్రీసిటీలో పర్యటన



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఈనెల 19(సోమవారం)న తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. శ్రీసిటీలో పలు కంపెనీల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. ముందుగా సోమవారం రోజున ఉండవల్లిలోని తన నివాసం నుంచి ఉదయం 10గంటలకు తిరుపతికి బయలుదేరుతారు. ఉదయం 11:30గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం అక్కడ్నుంచి హెలికాప్టర్ ద్వారా శ్రీసిటీకి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు.శ్రీసిటీలో ముందుగా 15సంస్థల కార్యకలాపాలను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అలాగే మరో ఏడు సంస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారు. మ్మెత్తం రూ.900 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటయ్యే ఈ సంస్థల ద్వారా 2,740మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరో రూ.1,213కోట్ల పెట్టుబడులకు సంబంధించి నాలుగు ప్రముఖ కంపెనీలతో అక్కడే ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. శ్రీసిటీ పర్యటన అనంతరం నెల్లూరు జిల్లాలో సోమశిల సాగునీటి ప్రాజెక్టును చంద్రబాబు సందర్శిస్తారు. అనంతరం సాయంత్రానికి ఉండవల్లి చేరుకుంటారు.సీఎం పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంజామల వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ వారు శ్రీసిటీలో పర్యటించారు. హెలిపాడ్ సహా బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఎం పర్యటన విజయవంతం చేయాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# మన దేవుళ్లతో స్పానిష్ కంపెనీ బిజినెస్..

# అమెరికాలో వీళ్లకు భలే గిరాకీ కూడా!

శుక్లాంబరధరం విష్ణుం.. ముద్దొచ్చే బొజ్జ గణపతి. కౌసల్య సుప్రజారామ.. నిలువెత్తు వేంకటేశ్వరుడు. తల్లీనిన్ను దలంచి.. చిరునవ్వుల సరస్వతీదేవి. వందే వందారు మందారం ఇందిరానంద కందలమ్..సిరులతల్లి లక్ష్మీదేవి. నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. శివాత్మకమైన మహా లింగం. అంతేనా.. తథాగత బుద్ధుడు, కరుణామయుడైన క్రీస్తు, ప్రేమైక జీవులు రాధాకృష్ణులు.. ఇలా అనేకానేక రూపాలు మనల్ని ఆధ్యాత్మిక జగత్తువైపు లాక్కెళ్తాయి. దేనికదే అపురూపం. ప్రతి బొమ్మలోనూ జీవకళ, అంతులేని వింత కాంతి. వీటిని తయారుచేసింది ఏ భారతీయ సంస్థో కాదు. స్పానిష్ లగ్జరీ పోర్స్‌లిన్ బ్రాండ్.. లాడ్రో! స్పెయిన్ నుంచి వచ్చి మరీ మన దేవతల విగ్రహాలను విక్రయించడం వెనుక లాడ్రోకు పెద్ద వ్యూహమే ఉంది. ఇప్పటికే, లాడ్రో వ్యాపారంలో పదకొండు శాతం భారత్ నుంచే జరుగుతున్నది. ఆ వాటా ఇంకొంత పెంచాలన్నది ఆలోచన. పాశ్చాత్య శిల్పాలు, గృహాలంకరణ వస్తువులు కూడా విక్రయిస్తున్నా.. 'స్పిరిట్ ఆఫ్ ఇండియా' కలెక్షన్‌లో భాగమైన











దేవతా మూర్తులకే గిరాకీ ఎక్కువ. వీటి ధరలు ఎనిమిదివేల రూపాయల నుంచి రెండున్నర కోట్ల వరకూ ఉంటాయి. ఈ మధ్యే లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన 'కృష్ణార్జున-గీతా సందేశం' విగ్రహాలు శరవేగంగా అమ్ముడవుతున్నాయి. ధర అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షలు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి లభిస్తున్న ఆదరణ ఆ విదేశీ సంస్థను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో ధరను రూ. పద్దెనిమిదిన్నర లక్షల నుంచి అమాంతం ముప్పై లక్షలకు పెంచేశారు. ఆన్‌లైన్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు





తయారీదారులు. ఈ మధ్యే లాడ్రో ఢిల్లీలో సువిశాలమైన షోరూమ్‌ను ప్రారంభించింది. 'భారత్‌లో విస్తరించాలనే ప్రయత్నంలో ఇది తొలి అడుగు' అంటారు ఆ సంస్థ సీఈవో అనా రోడ్రిగ్స్. భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. ఆ అవగాహన వల్లే కావచ్చు.. స్పిరిట్ ఆఫ్ ఇండియా కలెక్షన్‌కు ఇక్కడి కంటే అమెరికాలోనే గిరాకీ ఎక్కువ' అంటారు ఆమె.

# స్వచ్ఛంద సంస్థలు, అనాథ శరణాలయాలకు విరాళాలు ఇస్తున్నారా?

## ముందు ఈ విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం!

ఎవరి సంపాదన వారిది. ఎవరి ఖర్చులు వారివి. చివరగా మిగిలిన సొమ్ములోంచి కాస్తంత మొత్తాన్ని స్వచ్ఛంద సంస్థలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలకు విరాళంగా ఇవ్వాలనుకునేవారూ ఉంటారు. మంచి ఆలోచనే. సంఘజీవిగా అది బాధ్యత కూడా. మరో కోణంలో చూస్తే.. మానసిక సంతృప్తి కోసం మనం పెడుతున్న పెట్టుబడి అది. అందులో ప్రతి రూపాయీ మన స్వార్జితమే. ఆ సొమ్ము దుర్వినియోగం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



దాతృత్వం అనేది బలమైన పాజిటివ్ ఎమోషన్. పంచుకోవడంలోని ఆనందం అనిర్వచనీయం. దీనివల్ల మన జీవితానికి సార్థకత లభించిన అనుభూతి కలుగుతుంది. లేనివారితో పంచుకోవడం ఉన్నవారి బాధ్యత కూడా. కాబట్టే, ఆర్థిక మానసిక వేత్తలు దాతృత్వాన్ని 'మానవీయ పెట్టుబడి'గా అభివర్ణిస్తారు. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు దీర్ఘకాలంలో మన ఆస్తుల విలువను పెంచినట్టు.. విరాళాలు, దానాలు, సేవ.. హ్యాపీనెస్ ఇండెక్స్‌లో మన గ్రాఫ్‌ను పైపైకి తీసుకెళ్తాయి. 'ఓ అనాథ శరణాలయానికి నేనిచ్చిన విరాళమే నా జీవితంలో అత్యుత్తమ పెట్టుబడి' అంటారు వారెన్ బఫెట్. కానీ, సమాజం కోసం మనం కేటాయించిన సొమ్ము అందాల్సినవారికి అందినప్పుడే.. ఆ అనుభూతి, ఆనందాలకు సార్థకత. కాబట్టి సంస్థల ఎంపికలో, వ్యక్తుల బేరీజులో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎవరు ఏ లక్ష్యంతో పనిచేస్తున్నారన్నది తెలుసుకోవాలి.

### సరైన ఎన్జీవో కోసం..



దినపత్రికలలో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారాలు, తరచూ పలకరించే ఎస్సెమ్మెస్‌లు, కూడళ్ల దగ్గర పంచే కరపత్రాలు.. సాయం కోరుతూ, మద్దతు కోసం విజ్ఞప్తి చేస్తూ ఏదో ఓ రూపంలో మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం జరుగుతూనే ఉంటుంది. దేశంలో ముప్పై లక్షలకు పైగా ఎన్జీవోలు (ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు) ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. పేదల కోసం, అనాథల కోసం, వృద్ధుల కోసం, శారీరక-మానసిక వికలాంగుల కోసం, పర్యావరణం కోసం, రాజకీయ చైతన్యం కోసం.. ఇలా తమదైన రంగంలో నిజాయతీగా పని చేస్తున్న సంస్థలు అనేకం. దాతృత్వ ప్రధాన ఉద్దేశం ఆత్మసంతృప్తి. మనకు ఇష్టమైన, మన జీవితంతో ముడిపడిన సత్కార్యానికి డబ్బు కేటాయించినప్పుడు.. ఆ సంతృప్తి రెట్టింపు అవుతుంది. కాబట్టి తగిన ఎన్జీవోనే కాదు, ఆ సంస్థ కార్యకలాపాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

### కళ్లారా చూడండి..

అవార్డులు, బ్యాలెన్స్‌షీట్, పత్రికలలో కథనాలు.. అన్నీ ఒక ఎత్తు. అంతిమంగా మీరు కళ్లారా చూసిందే నిజం. మీకు నచ్చితేనే నచ్చినట్టు. కాబట్టి, మనసుకు దగ్గరగా అనిపించిన ఎన్జీవోను ఎంచుకోగానే.. ఓ పూట ఆ ఆవరణకు వెళ్లండి. అక్కడి పిల్లలు, అనాథలు, నిర్భాగ్యులతో మాట్లాడండి. అదే రంగంలో పనిచేస్తున్న మిగతా సంస్థలనూ సందర్శించండి. ఏ సంస్థ ఎక్కువ జీవితాలను ప్రభావితం చేస్తున్నది, ఏ సంస్థకు బతుకులను మార్చే శక్తి ఉంది, ఎవరి చేతిలో పెడితే కనుక మీ కష్టార్జితం సద్వినియోగం అవుతుంది.. అనేది కోణంలో ఆలోచించండి. కొన్ని సంస్థలు.. ఆ మొత్తాన్ని ఎలా ఖర్చుచేస్తున్నది, ఎవరికి సాయం చేస్తున్నది తెలియజేస్తూ న్యూస్‌లెటర్ కూడా ఇస్తాయి.

ఇలాంటి సమాచారం వల్ల.. మనకు ఆ ఎన్జీవో పట్ల నమ్మకం పెరుగుతుంది. ఆత్మీయులకు సిఫారసు చేస్తాం కూడా. దాతృత్వానికి పెట్టుబడి సూత్రాలను జోడిస్తున్నవారూ ఉన్నారు. నెలనెలా కొంత మొత్తాన్ని సిస్టమెటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)కు మళ్లించి.. దీర్ఘకాలంలో భారీ మొత్తాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీనివల్ల మరింత మొత్తం పోగవుతుంది.

మరిన్ని జీవితాలు బాగుపడుతాయి. ప్రతినెలా గుర్తుంచుకుని చెల్లించడం కష్టం అనిపిస్తే.. ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ (ఈసీఎస్) ద్వారా నెలనెలా ఫలానా తేదీన నిర్ణీత మొత్తాన్ని ఏదైనా ఎన్జీవో బ్యాంకు ఖాతాకు బదిలీ చేయవచ్చు. ఎంచుకున్న సంస్థ వెబ్‌సైట్‌లోకి వెళ్లి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడమూ ఒక పద్ధతి. నేరుగా డబ్బు ఇవ్వకపోయినా.. మన వృత్తి నైపుణ్యాన్ని ఆయా ఎన్జీవోల కోసం వినియోగించడం ద్వారానూ ఆత్మసంతృప్తి పొందవచ్చు. ఇది ఆర్థికేతర సేవ. మనం గీసిన పెయింటింగ్స్, మనం రాసిన పుస్తకాలు, మనం చెక్కిన శిల్పాలు.. విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని కూడా నలుగురి కోసం మళ్లించవచ్చు. మనకు సేద్యం ఉంటే, పంటలో కొంత భాగాన్ని పేదలకు పంచవచ్చు. మనసుంటే మార్గాలు అనేక. దారి ఏదైనా దాతృత్వం గొప్ప లక్షణం.

### పన్ను మినహాయింపు..

విరాళాల ద్వారా ఆదాయపన్ను ప్రయోజనాన్నీ పొందొచ్చు. ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 80 జీ ప్రకారం.. యాభై నుంచి నూరు శాతం పన్ను వినహాయింపు లభిస్తుంది. కానీ, ఆ విరాళం మన మొత్తం ఆదాయంలో పదిశాతానికి మించకూడదు. అయితే, ఇక్కడో నిబంధన ఉంది.

మనం విరాళం అందించిన సంస్థలకు 80 జీ రిజిస్ట్రేషన్ తప్పక ఉండాలి. అప్పుడే, నోటిఫైడ్ సంస్థల జాబితాలో చోటు లభిస్తుంది. మినహాయింపులకు వీలూ ఉంటుంది. కొత్త టాక్స్ విధానాన్ని ఎంచుకునేవారికి ఈ మినహాయింపు వర్తించదు. పాత పద్ధతినే ఎంచుకున్నా.. రెండు వేల రూపాయలకు మించిన నగదు విరాళాలు ఈ పరిధిలోకి రావు. దుస్తులు, వస్తువులు, ఆహారం, పుస్తకాల రూపంలో ఇచ్చిన విరాళాలు కూడా 80 జీ కింద అనర్హమైనవే.

# ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారా..

## అయితే ఈ టిప్స్ మీ కోసమే..!



ఇప్పుడు ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల్లో ఫ్యాటీ లివర్ కూడా ఒకటి. ఈ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు సరైన ఆహార నియమాలు పాటించకపోతే తీవ్రత మరింత ముదిరే ప్రమాదం ఉంది. కాబట్టి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే ఫ్యాటీ లివర్ సమస్య పెరగకుండా ఉంటుంది..? ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే సమస్య మరింత ముదురుతుంది..? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

సమస్యను తగ్గించే పదార్థాలు

### వెల్లుల్లి

కాలేయ వాపు (ఫ్యాటీ లివర్) సమస్యపై చేసిన ఆనేక పరిశోధనల ప్రకారం.. ఈ వ్యాధితో బాధపడుతున్న వారు ఆ సమస్య నుంచి బయట పడాలంటే వెల్లుల్లి చాలా బాగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే వెల్లుల్లిలో కొవ్వును తగ్గించగల శక్తితోపాటు ఆరోగ్యానికి మేలు చేసే చాలా పోషకాలు ఉన్నాయి.

### గ్రీన్ టీ

ఫ్యాటీ లివర్‌కు చెక్ పెట్టడంలో యాంటీ ఆక్సిడెంట్లను సమృద్ధిగా కలిగి ఉన్న గ్రీన్ టీ కూడా మెరుగ్గా పని చేస్తుంది. ఈ యాంటీ ఆక్సిడెంట్లు కణాలను రిపేర్ చేయడంతో పాటు బరువు తగ్గడంలో తోడ్పడుతాయి. అదేవిధంగా మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించి ఫ్యాటీ లివర్‌ని సమస్యను తగ్గించడంలో కూడా ఇవి కీలకపాత్ర పోషిస్తాయి.

### అవకాడో

ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారికి అవకాడో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ అవకాడోలోని పోషకాలు ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించి కాలేయాన్ని ఎంతో సురక్షితంగా ఉంచడంతోపాటు బరువు తగ్గడానికి దోహదపడుతాయి.

### సమస్యను పెంచే పదార్థాలు

### పాస్తా, ఫ్రైడ్ రైస్, వైట్ బ్రెడ్

కాలేయంలో వాపు సమస్య ఉన్నవాళ్లు పాస్తా, ఫ్రైడ్ రైస్, వైట్ బ్రెడ్ లాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు చాలా దూరంగా ఉండాలి. ఎందుకంటే ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల్లో ఫైబర్ తక్కువగా ఉంటుంది. వీటిని తినడంవల్ల శరీరంలో షుగర్ లెవెల్స్ ఈజీగా పెరుగుతాయి. చక్కెరలు పెరిగినప్పుడు కాలేయంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. దాంతో ఫ్యాటీ లివర్ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది.

### చాక్లెట్, లడ్డూ, ఐస్ క్రీమ్, కూల్ డ్రింక్స్

చక్కెరలు ఎక్కువగా ఉండే చాక్లెట్, లడ్డూ, ఐస్ క్రీమ్, కూల్ డ్రింక్ లాంటి పదార్థాలు కూడా ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి ప్రమాదకరం. వాటితో కాలేయంలో చక్కెరలు చేరి ఫ్యాటీ లివర్ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

# నెలసరి రావాలంటే మందులు వాడాల్సి వస్తుంది..

## ఈ సమస్యకు కారణం బరువు పెరగడమేనా?



నా వయసు 21 సంవత్సరాలు. ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు. బరువు 65 కేజీలు. మూడేళ్ల నుంచి పీసీఓడీ సమస్య ఉంది. లాక్‌డౌన్‌లో బరువు పెరిగాను. ఆ తర్వాతే ఈ ఇబ్బంది వచ్చింది. ప్రస్తుతం నెలసరి రావాలంటే డాక్టర్ ఇచ్చిన మందులు వాడాల్సి వస్తున్నది. నేను బరువు పెరగడం వల్లే ఈ సమస్య వచ్చిందా. బరువు తగ్గితే తగ్గిపోతుందా?

**- ఓ పాఠకురాలు**

అవును, కచ్చితంగా బరువు పెరగడం వల్లే మీకు ఈ సమస్య వచ్చింది. అలాగే వేళకు తిండి, నిద్రలేని జీవనశైలి కూడా ఇందుకు కారణం కావచ్చు. బరువు పెరిగితే విసరల్ ఫ్యాట్ కూడా ఎక్కువ అవుతుంది. అంటే ఆడపిల్లల్లో పొట్టచుట్టూ చేరే కొవ్వు ఇది. దీనివల్ల శరీరంలోని ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. దాంతో అండం సమయానికి విడుదల కాదు. వీటన్నిటి వల్లా నెలసరి సక్రమంగా రాదు. దాన్ని సరిచేసేందుకు హార్మోన్ మాత్రలు వాడాల్సి వస్తున్నది.కాబట్టి ముందు మీరు బరువు తగ్గండి. సరైన ఆహారాన్ని తీసుకుని, వ్యాయామాన్ని రోజువారీ కార్యక్రమాల్లో భాగం చేసుకోండి. పచ్చళ్లు, స్వీట్లు, చక్కెర, వేపుళ్ల లాంటివి దూరం పెట్టండి. అలా అని పూర్తిగా తిండి మానేయకూడదు. ఉదయాన్నే నడక ప్రారంభించాలి. ఇవన్నీ చేస్తూ బరువు తగ్గాలి. అప్పుడు పీసీఓడీ తగ్గి, గర్భం ధరించడమూ సులభం అవుతుంది. లేకపోతే ప్రెగ్నెన్సీ సమయంలో బీపీ, షుగర్‌లాంటివి రావడమే కాదు, అబార్షన్లు ఎక్కువగా జరిగే ప్రమాదమూ ఉంది. కాబట్టి డాక్టర్ ఇచ్చిన మందులు వాడుతూనే బరువు తగ్గే ప్రయత్నం చేయండి. వరుసగా మూడు నెలలు నెలసరి రాకపోతే గర్భాశయంలో ఉండే పొర మందం అయిపోయి, మరికొన్ని కొత్త సమస్యలకు దారితీస్తుంది. జాగ్రత్త.

# సత్తు షర్బత్..

## వేసవిలో శరీరానికి వేడిచేయకుండా కాపాడుతుంది..!

**కావలసినవి:** వేయించిన శనగపప్పు కప్పు, నిమ్మకాయలు రెండు, పంచదార పొడి రెండు టేబుల్ స్పూన్లు, పుదీనా ఆకులు ఏడు, పచ్చిమిర్చి ఒకటి (సన్నగా తరగాలి), జీలకర్ర పొడి అరటీస్పూను, బ్లాక్ సాల్ట్ పావు టీస్పూను, సాధారణ సాల్ట్ పావు టీస్పూను, ఐస్‌క్యూబ్స్ పావు కప్పు.**తయారీ:** శనగపప్పుని మిక్సీజార్‌లో వేసి మెత్తగా పొడిచేయాలి. ఈ పొడిని జల్లెడపట్టుకుని ఒకగిన్నెలోకి తీసుకోవాలి. శనగపిండిలో కొద్దిగా నీళ్లుపోసి ఉండలు లేకుండా కలపాలి. తరువాత కప్పు నీళ్లుపోసి మరోసారి కలుపుకోవాలి ఇప్పుడు దీనిలో బ్లాక్‌సాల్ట్, సాధారణ సాల్ట్, పంచదార పొడి, జీలకర్ర పొడి, పచ్చిమిర్చి తరుగు, నిమ్మరసం, పుదీనా ఆకులను సన్నగా తరిగి వేసి చక్కగా కలపాలి చివరిగా ఐస్‌క్యూబ్స్ వేసి సర్వ్‌చేసుకుంటే సత్తు షర్బత్ ఎంతో రుచిగా ఉంటుంది. ఈ షర్బత్‌లోని ఉప్పు, ఐరన్, పీచుపదార్థం జీర్ణక్రియను సక్రమంగా జరిగేలా చేసి గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను దరిచేరనివ్వవు.దీనిని పరగడుపున తీసుకుంటే మరింత బాగా పనిచేస్తుంది

శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపి మంచి డీటాక్సింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. వేసవిలో రోజుకొక గ్లాస్ తాగితే.. దాహం తీరడంతోపాటు, శరీరానికి వేడిచేయకుండా ఉంటుంది.

## కోల్‌కత్తా ఘటనను సుమోటోగా

# స్వీకరించిన సుప్రీం

వైద్యులకు భద్రతాపరమైన చర్యలు పెంచాలని కోరుతున్నారు.మరోవైపు ఈ ఘటనపై బాధితురాలి తల్లి కీలక వివరాలు వెల్లడించారు. మీ కూతురు అనారోగ్యంగా ఉందని తనకు మొదటగా కాల్ వచ్చిందని ఆమె చెప్పారు. ఆ తర్వాత కాల్ కట్ అయ్యిందని వెంటనే ఫోన్ చేసి ఏమైందని అడిగితే ఆస్పత్రికి రమ్మన్నారని వెల్లడించారు. మళ్లీ ఫోన్ చేస్తే మీ కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పారని వాపోయారు. తన కుమార్తె గురువారం డ్యూటీకి వెళ్లిందని శుక్రవారం రాత్రి 10:53 గంటలకు ఫోన్ కాల్ వచ్చిందన్నారు. తాము అక్కడికి చేరుకున్న తర్వాత తమ కూతుర్ని చూడటానికి అనుమతించలేదన్నారు. మూడు గంటలకు అనుమతిచ్చారని లోపలికి వెళ్లి చూస్తే ప్యాంట్ ఓపెన్‌లో ఉందని శరీరంపై ఓ వస్త్రం మాత్రమే ఉందంటూ కన్నీరు పెట్టుకున్నారు. చేయి విరిగిందని కళ్ల నుంచి, నోటి నుంచి రక్తం వస్తోందని ఎవరో హత్య చేసినట్లుగా అనిపించిందన్నారు. వెంటనే ఇది ఆత్మహత్య కాదు హత్య అని వారికి చెప్పానన్నారు. కూతుర్ని డాక్టర్ చేయడానికి చాలా కష్టపడ్డామని కానీ ఆమె హత్యకు గురైందని ఆ కన్నతల్లి గుండెలు పగిలేలా రోదిస్తున్నారు.మరోవైపు సీబీఐ ఈ కేసులో ప్రధాన నిందితుడికి మానసిక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తోంది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి చెందిన సైకాలజీ నిపుణులు అతని మానసిక పరిస్థితని విశ్లేషిస్తున్నారు. వీరికి తోడుగా సీబీఐకి చెందిన సైకాలజిస్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు ఈ ఘటనలో ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ వరుసగా మూడు రోజుల పాటు విచారించింది.

## సీఎల్పీ భేటీలో అభిషేక్ మను

# సింఘ్వీ అభ్యర్థిత్వానికి ఆమోదం

మను సింఘ్వీతో పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎల్పీ సమావేశానికి హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య తదితరులు సైతం ఈ సమావేశానికి హాజరయ్యారు. నేడు ఉదయం 11 గంటలకు అభిషేక్ మను సింఘ్వీ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. సీనియర్ నేత కే కేశరావు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరడం తెలిసిందే. కేకే రాజీనామాతో ఓ స్థానం ఖాళీ అయింది.అంతకుముందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణకు వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆదివారం మధ్యాహ్నం ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కూడా అభిషేక్ సింఘ్వీ మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని సింఘ్వీ ఆహ్వానించారు. తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ రాజ్యసభకు వెళ్లనున్నారు. కేకే రాజీనామాతో ఖాళీ అయిన ఎంపీ సీటు నుంచి కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ని పెద్దల సభకు పంపిస్తోంది. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న కేశవరావు ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేకే కంటే ముందే ఆయన కుమార్తె, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2020లో కేకే రాజ్యసభకు ఎంపికయ్యారు. మరో రెండేళ్లు పదవీ కాలం ఉంది.

## పద్మ అవార్డు గ్రహీతలైన డాక్టర్లు ప్రధాని మోదీకి లేఖ

**- డిమాండ్లు ఇవే**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కోల్‌కత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్ పై హత్యాచారం ఘటనపై దేశ వ్యాప్తంగా ఆందోళన కొనసాగుతోంది. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉరి తీయాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో పలు రాష్ట్రాల్లో ట్రెయినీ డాక్టర్ కుటుంబానికి మద్దతుగా, దారుణ ఘటనను వ్యతిరేకిస్తూ ర్యాలీలు చేస్తున్నారు. కోల్‌కత్తా డాక్టర్ అత్యాచార ఘటనపై పద్మ అవార్డు గ్రహీతలైన 71 మంది ప్రధాని మోదీకి లేఖ రాశారు. హత్యకు గురైన మహిళా డాక్టర్ కుటుంబానికి సంఘీభావం ప్రకటించిన పద్మశ్రీ డాక్టర్లు తమ రక్షణకు చర్యలు సూచించారు. వైద్యారోగ్య రంగంలో సేవలు అందిస్తున్న సిబ్బంది రక్షణపై డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి రాసిన లేఖలో కొన్ని విషయాలపై డాక్టర్లు డిమాండ్లు చేశారు.

### డాక్టర్ల 5 ప్రధాన డిమాండ్లు ఇవే..

1) డాక్టర్ల రక్షణ కోసం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలి.
2) లైంగిక దాడులు, నేరాలకు పాల్పడేవారిని కఠినంగా మరియు నిర్ణీత కాలవ్యవధిలోగా శిక్షించేలా చర్యలు.
3) ఆస్పత్రులు, వైద్యారోగ్య సంస్థల్లో హెల్త్‌కేర్ సిబ్బంది రక్షణకు మరింత మెరుగైన భద్రతా చర్యలు.
4) హెల్త్‌కేర్ నిపుణులు, సిబ్బంది రక్షణ కోసం పటిష్టమైన సరికొత్త చట్టం తీసుకురావాలి.
5) కొత్త చట్టంలో వైద్యులపై దాడులకు పాల్పడేవారిపై కఠినమైన శిక్షలు ఉండేలా చూడాలి.

# మంకీపాక్స్‌పై అప్రమత్తమైన కేంద్రం

ప్రధాని మోదీ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. భారత్ లో ఎంపాక్స్ కేసులు నమోదు కాలేదని, భారీగా వ్యాప్తి చెందే అవకాశాలు తక్కువేనని తాము అంచనా వేసినట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. మంకీపాక్స్ ను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధతపై హైలెవల్ మీటింగ్‌లో ఉన్నతాధికారులతో డా. పీకే మిశ్రా చర్చించారు. ఎంపాక్స్ వ్యాప్తిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబులను సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.

మంకీపాక్స్ వ్యాప్తిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేయాలని సూచించారు.2022లో 116 దేశాల్లో మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. 99,176 మందికి మంకీపాక్స్ సోకగా 208 మంది మృతి చెందారని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశాల్లో ఎంపాక్స్ కేసులు నమోదవుతున్నాయి. కాంగో దేశంలో ఈ కేసులు వేగంగా వ్యాపిస్తున్నాయని.. 2024లో ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు 18 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. వీరిలో 537 మంది మృతిచెందారు. ఎంపాక్స్ వేగంగా వ్యాపిస్తుందని, దీని కట్టడికి చేపట్టాల్సిన చర్యలు, సలహాలు, సూచనలు త్వరలోనే విడుదల చేస్తామని డబ్ల్యూహెచ్‌వో చెప్పింది. ఆఫ్రికా దేశాలతో పాటు పాకిస్తాన్, స్వీడన్ సహా మరికొన్ని దేశాల్లో ఎంపాక్స్ కేసులు నమోదు కాగా, మరణాల రేటు 2.8 శాతంగా ఉంది. 95 నుంచి 98 శాతం ఎంపాక్స్ కేసులు ఆఫ్రికాలో, ముఖ్యంగా కాంగోలోనే నమోదవుతున్నాయి.

### మొదటి కేసు నమోదైంది ఎప్పుడంటే..

మంకీపాక్స్ అనేది కరోనా వ్యాప్తి లాంటిది కాదు, కానీ ఇది ఒక వైరల్ ఇన్ఫెక్షన్. ఇది జంతువులతో పాటు మానవులను సైతం ప్రభావితం చేస్తుంది. ఆర్థోపాక్స్ వైరస్ జాతికి చెందినదిగా ఎంపాక్స్‌ను గుర్తించారు. ఈ వైరస్ సోకిన వారికి చర్మంపై గడ్డలు, పొక్కులు లాగ వచ్చి, దురద పెడుతుంది. ఎంపాక్స్‌ను తొలిసారిగా 1958లో కోతులలో గుర్తించారు. కోతులలో తొలిసారి గుర్తించడంతో దీనికి మంకీపాక్స్ అని నామకరణం చేశారు. ఆపై 1970లో ఏడాదిలోపు వయసున్న ఓ బాలుడికి మంకీ ఫాక్స్ వచ్చినట్లు తొలి కేసు నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2022లో ఈ మంకీపాక్స్ను ఎంపాక్స్‌గా నామకరణం చేసింది.

శ్రీసిటీ పర్యటనకు చంద్రబాబు

చేయనున్నారు. శ్రీ సిటీలో రూ.900 కోట్ల పెట్టుబడితో 2,740 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరో రూ.1213 కోట్లు పెట్టుబడలకు ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో వివిధ కంపెనీలతో సీఈవోలతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు.

### ఈ కంపెనీలు ప్రారంభం

శ్రీసిటీలో సీఎం చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియాకు చెందిన ఎల్‌జీకేమ్, ఇజ్రాయెల్‌కు చెందిన నియోలింక్, జపాన్‌కు చెంది నైడిక్, ఓజేఐ ఇండియా ప్యాకేజ్, జర్మనీకి చెందిన బెల్ పరిశ్రమలతోపాటు భారత్‌కు చెందిన అడ్మైర్, ఆటోడేటా, బాంబేకోటెడ్ స్పెషల్ స్టీల్స్, ఈప్యాక్, ఐఎస్ఎస్‌కేఏవై, ఎవర్ షైన్, జేజేఐ, త్రినాథ్, జెన్‌లెనిన్‌ను ప్రారంభించనున్నారు. చైనాకు చెందిన ఎన్‌జీసీ, బెల్జియంకు చెందిన వెర్మేరియన్, జపాన్ చెందిన ఏజీ అండ్ పీ పరిశ్రమలకు శంకుస్థాపన చేయనున్నారు. జపాన్‌కు చెందిన రెండు పరిశ్రమలు, యూఏఈ, సింగపూర్‌తోపాటు ఇండియాకు చెందిన ఒక్కో పరిశ్రమ ఏర్పాటుపై ఒప్పందాలు చేసుకోనున్నారు.

# సంక్షేమ పథకాలపై తాజా నిర్ణయం

సిద్ధమవుతుంది. ఇప్పటి వరకూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఇక పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టాలని యోచిస్తుంది. ఇందుకోసం కసరత్తులు ప్రారంభించింది. సెప్టెంబరు నెలలో ఏపీలో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశముందని చెబుతున్నారు. 19వ తేదీ నుంచి ఈ నెల 19వ నుంచి 22వ తేదీ వరకు వివిధ శాఖలతో ఆర్థిక శాఖ సమావేశాలు జరపనుంది.

### పథకాల అమలుపై

ఈ నెల 31వ తేదీలోగా బడ్జెట్ అంచనాలను పంపాలని ఇప్పటికే అన్ని శాఖలను ఆర్థిక శాఖ కోరింది. ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాలకు ఈ పూర్తి స్థాయి బడ్జెట్ లో నిధులు కేటాయించే అవకాశముంది. ఓట్ ఆన్ ఎకౌంట్ లో సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపు చేయలేదు. ఈ సారి బడ్జెట్ లో ప్రభుత్వం అమలు చేయాల్సి ఉన్న పథకాలకు నిధుల కేటాయింపు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పెన్షన్ రూ 4 వేలకు పెంచి ప్రభుత్వం అమలు చేస్తోంది. దసరా నుంచి మరో రెండు పథకాలను ప్రారంభించాలని భావిస్తోంది.

### దశల వారీగా

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు దిశగా కసరత్తు సాగుతోంది. ఈ రెండు పథకాలకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు ఈ సారి ప్రతిపాదిస్తారని సమాచారం. ఇక, వచ్చే సంక్రాంతి వేళ అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అమ్మకు వందనం, మహిళలకు రూ 1500 జమ వంటి నిర్ణయాలు మాత్రం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# వైసీపీ సీనియర్ల బాధ్యతల్లో మార్పులు

కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలోనూ ముఖ్య నేతల బాధ్యతలను మార్పు చేయాలని నిర్ణయించారు. పార్టీ వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షించాలని నిర్ణయం తీసుకున్నారు. అధికార ప్రతినిధులు జిల్లా నాయకత్వాలను పూర్తిగా పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చించి అధికారికంగా నిర్ణయం వెల్లడించనున్నారు.

### కసరత్తు

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకే పరిమితం అయింది. ప్రజలతో పాటుగా పార్టీ కేడర్ తో జగన్ దూరంగా ఉండటమే ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. జగన్ కోటరీలో ఉన్న ముఖ్య నేతల వ్యవహార శైలి సైతం ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. సజ్జల, ధనుజంయ్ రెడ్డి లాంటి వారి తీరు పైన సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. దీంతో ఫలితాల తరువాత పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా సజ్జల మీడియా సమావేశాలు కీలక నిర్ణయాలకు దూరంగా ఉంటున్నారు.

### నివేదికలు

ఇప్పుడు పార్టీ అనుబంధ సంఘాలతో పాటుగా మీడియా వ్యవహారాలను తిరిగి విజయ సాయిరెడ్డికి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జిల్లాల్లో ఏరి కోరి ఎంపిక చేసిన అధ్యక్షులు ప్రస్తుతం పలు కార్పోరేషన్లు మున్సిపాల్టీలను టీడీపీ కైవసం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నా సమర్ధవంతంగా వ్యవహరించటం లేదనే అభిప్రాయం ఉంది. ఎన్నికల సమయం నుంచి కొందరు జిల్లా అధ్యక్షుల తీరు పైన ఫిర్యాదులు ఉన్నాయి. దీంతో ఇప్పుడు అయిదు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాల అధ్యక్షుల మార్పు ఖాయమైందని సమాచారం.

### నిర్ణయాలు

జిల్లాల్లో పార్టీ నేతలను ముందుగా యాక్టివ్ చేయాలని జగన్ నిర్ణయించారు. ఆ తరువాత జిల్లాల పర్యటనలకు జగన్ సిద్దం అవుతున్నారు. ఇక నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున ఇంఛార్జ్ ల ను మార్పు చేసారు. ఇప్పుడు నియోజవర్గాల వారీగానూ జగన్ పరిస్థితిని ఆరా తీస్తున్నారు. కడప జిల్లా పరిషత్ స్వాధీనం కోసం టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. దీంతో జిల్లాకు చెందిన పార్టీ జెడ్పీటీసీలతో ఈ నెల 21 న జగన్ సమావేశం ఏర్పాటు చేసారు. పార్టీ కార్యాలయంలో జగన్ కేడర్ కు అందుబాటులో ఉండటంతో పాటుగా యాక్టివ్ గా ఉండే నేతలకు కీలక బాధ్యతలు అప్పగింతకు సిద్దమయ్యారు.

# బీఆర్‌ఎస్సే బీజేపీలో విలీనమా.?

బీజేపీ ఎప్పుడూ దూరంగా ఉంటుందన్నారు. కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రుణాలు మాఫీ కాని రైతులకు బ్యాంక్‌ల నుంచి ఎన్‌వోసీలు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుల కోసం బీజేపీ కొట్లాడుతుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజల్ని పక్కదారి పట్టిస్తున్నారంటూ మండిపడ్డారు.

### బీజేపీకి అంత ఖర్మ పట్టలేదు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వార్తల్ని బండి సంజయ్ ఖండించారు. 'బీఆర్ఎస్ పార్టీ విలీనం కావడం ఖాయమని, కానీ కాంగ్రెస్ లో కలిసి పోతుంది. అందువల్లే కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ లో మొదలైంది, ఇప్పుడు మళ్లీ హస్తం పార్టీ గూటికే చేరుతున్నారు. అవినీతి పార్టీ బీఆర్ఎస్ తో పొత్తులు, విలీనం చేసుకోవాల్సిన ఖర్మ బీజేపీకి పట్టలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్ కే ఉంది. 6 గ్యారంటీల అమలుపై ఫోకస్ చేయకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు.

### రైతు రుణమాఫీ అమలు కాలేదని మండిపాటు

ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చడం లేదు. రుణమాఫీ కావడంల లేదని, అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కాంగ్రెస్ నేతలకు చీమ కుట్టినట్లు కూడా లేదు. 64 లక్షల మంది రైతులు లోన్ తీసుకుంటే 22 లక్షల మందికే రుణమాఫీ చేస్తారా? సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మల్ని రైతులు, ప్రజలు దహనం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మాత్రమే పార్టీల విలీనం అని డ్రామాలు ఆడుతున్నారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది. ఎన్నికల సమయంలో 40 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించారు. బడ్జెట్ లో రూ.26 వేలు కోట్లు కేటాయించి, ఇప్పుడు రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా?' అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.
అయితే, తెలంగాణ వ్యవసాయశాఖ మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులు అందరికీ రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వివరాలు సరిగ్గా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిన రైతులందరికీ మూడు విడతల్లో రుణమాఫీ చేసినట్లు తెలిపారు. అర్హులై ఉండి ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి రైతులు తమ వివరాలు సమర్పించాలని సూచించారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో

# రాజుల పాత్ర

మాట్లాడుకోలేమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇక టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సత్తా చాటిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తనకు మంచి మిత్రుడని తెలపారు. మరోవైపు టాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తెలుగు సినిమా రేంజ్‌ను తీసుకెళ్లిన సినిమాలో బాహుబలి పాత్రను ప్రభాస్ లేకుండా ఊహించలేమని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. వీళ్లందరికీ అసలు క్యారెక్టర్ కష్టపడేతత్వమేనని అందుకే ఏ రంగమైనా ఇంతలా సత్తా చాటుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజులను చట్ట సభల్లోకి తీసుకోవాలనే ఆలోచన ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. తొలుత పార్టీలో అవకాశం ఇస్తామని తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తామంటూ కీలక ప్రకటన కూడా చేశారు.

ఈ క్రమంలోనే విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, కుమరం భీం స్ఫూర్తితో కొన్నేళ్లుగా పోరాడి ప్రభుత్వం ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.హైదరాబాద్ అభివృద్ధిలో రాజుల పాత్ర చాలా ఉందని ఇప్పుడు నిర్మించబోయే ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడులు పెట్టాలని కోరారు. తమ ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు హైదరాబాద్‌లో క్షత్రియ భవన్ కావాలని విజ్ఞప్తి చేయగా మంజూరు చేస్తానని మళ్లీ క్షత్రియ భవన్ నిర్మాణమయ్యాక అందులోనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# రాహుల్, ఖర్గేలకు కేటీఆర్ లేఖ

తెలంగాణ రైతుల తరపున మీకు ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్న రైతు రుణమాఫీ మోసం వలన లక్షలాదిమంది రైతులు తీవ్రమైన ఆవేదనలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట మీరు విడుదల చేసిన హామీలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అనేది అత్యంత కీలకమైన అంశం అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.అబద్ధాలు, అభూతకల్పనలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన సీఎం రేవంత్.. 3 విడతలుగా మోసం చేస్తూ.. 8 నెలలుగా ఊరించి ఊరించి చివరికి రైతులను ఉసూరుమనిపించారు. కనీసం 40 శాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండానే వందశాతం రుణమాఫీ పూర్తయిపోయిందని ప్రకటించడం వందకు వందశాతం అబద్ధం. అందుకే తెలంగాణలో రుణమాఫీ పేరిట జరిగిన నయవంచనకు సంబంధించిన లెక్కలు మీకు తెలుసో లేదో అనే ఉద్దేశంతో సీఎం చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఈ లేఖలో పొందుపరుస్తున్నాను.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయింది. ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ది చేకూరింది. కాంగ్రెస్ చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే.. లబ్దిదారుల సంఖ్యతోపాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కావాలి. కానీ కేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనం. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 22 లక్షల మందికి తూతూమంత్రంగా చేయడం.. కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది.అసలు లక్ష రూపాయల రుణమాఫీ కన్నా రెండు లక్షల రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 14 లక్షలు తగ్గడం రైతు రుణమాఫీ ఏ మేరకు విఫలమైందో అద్దం పడుతుంది. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ లెక్క ప్రకారం రెండు లక్షల రుణమాఫీకి 49,500 కోట్లు అంచనా వేశారు. ముఖ్యమంత్రే స్వయంగా రుణమాఫీకి 40వేల కోట్ల వరకు అవుతుందని తొలుత చెప్పుకొచ్చారు. కడుపు కట్టుకుంటే ఇది పెద్ద విషయం కాదని ఇంటర్వ్యూల్లో గొప్పలు చెప్పారు. చివరికి రాష్ట్ర కేబినెట్ సమావేశం వరకు వచ్చే సరికి 31 వేలకు దీన్ని కుదించారు. కనీసం అంతమేరకైనా చేశారా అంటే అదీ లేదు. రాష్ట్ర బడ్జెట్ లో మరింత కోత పెట్టి 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. తీరా మూడు విడతల రుణమాఫీ తతంగాన్ని రూ.17,933 కోట్లతో మమ అనిపించారు. 49,500 కోట్ల రూపాయల రెండు లక్షల రుణమాఫీ కాస్తా మూడు విడతల్లో దాదాపు మూడింతలు తగ్గి 17,933 చేరింది. 40 శాతం కూడా రుణమాఫీ చేయకుండా లక్షలాది మంది రైతులను నట్టేట ముంచి ప్రక్రియ పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయడంతో యావత్ తెలంగాణ ఇవాళ రైతుల ఆందోళనలతో అట్టుడుకుతోంది.కాంగ్రెస్ అధిష్టానానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రైతులను నిలువునా మోసం మోసం చేసిన ఈ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తన వైఖరి మార్చుకొని రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రాష్ట్రంలోని అన్నదాతల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అప్పటివరకు తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాను" అని లేఖలో రాశారు.

## బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ అవయవాల దానం

మన్సూరాబాద్, : బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ అవయవాలను దానం చేసి మరి కొందరికి ప్రాణం పోశారు కుటుంబసభ్యులు. వివరాల్లోకి వెళ్తే.. ఎల్బీనగర్, శాతవా హననగర్‌కు చెందిన కాంతాబెన్ పటేల్ (55) ఈ నెల 16న ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా కింద పడి పోయి అపస్మారకస్థితికి చేరుకుంది. వెంటనే ఆమెను కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో చేర్పించారు. ఒక రోజు పాటు ఐసీయూలో ఉంచి చికిత్స అందించినప్పటికీ ఆమె ఆరోగ్యం మెరుగుపడలేదు. ఈనెల 17న సాయంత్రం 5:28 గంటలకు కాంతాబెన్ పటేల్ బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న జీవన్‌ధాన సంస్థ ప్రతినిధులు కాంతాబెన్ కుటుంబసభ్యులను కలుసుకుని అవయవదానంపై అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్ అయిన ఆమె అవయవాలను దానం చేసినట్లయితే మరి కొందరికి జీవితాలను ప్రసాదించవచ్చునని జీవన్‌ధాన్ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. మరణించిన తమ కుటుంబసభ్యుడి వలన మరి కొందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలుసుకున్న వారు బ్రెయిన్‌డెడ్ అయిన కాంతాబెన్ పటేల్ అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. కాంతాబెన్‌కు చెందిన రెండు కిడ్నీలు, లివర్ దానం చేశారు.

## బ్యాంకు సమస్యల కారణంగానే అజిత్ పవార్‌తో ఉన్నా

## - ఎన్సీపీ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు

ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ వర్గానికి చెందిన ఎన్సీపీ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. తనకున్న బ్యాంకు సమస్యల కారణంగానే అజిత్ పవార్ వెంట ఉన్నట్లు తెలిపారు. అయితే శరద్ పవార్‌ను తాను ఎప్పుడూ గౌరవిస్తానని ఆయన అన్నారు. శనివారం వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీపీ ఎమ్మెల్యే రాజేంద్ర షింగ్నే పాల్గొన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్‌తో కలిసి వేదికను పంచుకున్నారు. కాగా, ఎన్సీపీ ఎమ్మెల్యే రాజేంద్ర షింగ్నే ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. శరద్ పవార్‌ను తాను ఎప్పుడూ గౌరవిస్తానని ఆయన అన్నారు. 'నా జిల్లా సహకార బ్యాంకు (బుల్దానాలో) ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిస్సహాయత కారణంగా నేను అజిత్ దాదా (అజిత్ పవార్)తో కలిసి ప్రభుత్వం వైపు వెళ్లాల్సి వచ్చింది. ఈ రోజు ప్రభుత్వం నుంచి జిల్లా సహకార బ్యాంకు రూ. 300 కోట్లు పొందింది. కానీ పవార్ సాహెబ్ (శరద్ పవార్) నాకు ఎల్లప్పుడూ గౌరవనీయులు' అని అన్నారు. మరోవైపు ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఎంవీఏ కూటమి విజయంతో ఎన్సీపీ నేతలు ఇప్పటికే శరద్ పవర్ శిబిరంలో చేరుతున్నారు. అజిత్ పవార్ వెంట ఉన్న మరికొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు బహిరంగంగానే శరద్ పవార్‌కు మద్దతిస్తున్నారు.

## నా బిడ్డపై దారుణానికి తెగబడిన వారిని

## ఇప్పటివరకూ అరెస్ట్ చేయలేదు : బాధితురాలి తల్లి

తమ కూతురిని వైద్యురాలిని చేసేందుకు తామెంతో కష్టపడ్డామని, చివరకు ఆమెను కిరాతకంగా హత్య చేశారని కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ ఆస్పత్రి ఘటనలో బాధితురాలి తల్లి ఆందోళన వ్యక్తం చేశారు. దోషిని వీలైనంత త్వరలో అరెస్ట్ చేస్తామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హామీ ఇచ్చినా ఇంతవరకూ ఏం జరగలేదని విచారం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారని, అయితే ఈ ఘటనలో పలువురి ప్రమేయం ఉందని తాను భావిస్తున్నాని చెప్పారు. ఈ ఘటనకు మొత్తం డిపార్ట్‌మెంట్ బాధ్యత వహించాలని ఆమె పేర్కొన్నారు. పోలీసులు సరైన రీతిలో స్పందించలేదని ఆరోపించారు. తమ కూతురి హత్యాచార ఘటనపై పెల్లుబుకిన నిరసనను చల్లార్చేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని తాను భావిస్తున్నానని అన్నారు. ప్రజలు నిరసన చేపట్టకుండా నిరోధించేందుకు ఈరోజు 144 సెక్షన్ విధించారని అన్నారు. పోలీసులు తమతో ఏమాత్రం సహకరించడం లేదని, వారు వీలైనంత త్వరగా కేసును మూసివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పోస్ట్‌మార్టం నిర్వహించి సత్వరమే మృతదేహాన్ని తొలగించాలనే ఆతృతతో ఉన్నారని మండిపడ్డారు. మరోవైపు తమ కూతురి మృతదేహాన్ని తమకు ఆలస్యంగా చూపించారని, ఆమె వంటిపై పలు గాయాలున్నాయని, ఇది ఆత్మహత్య కాదు హత్యేనని తాను ఆస్పత్రి సిబ్బంది, పోలీసులకు స్పష్టం చేశానని చెప్పారు.

## ఏపీ రాజధాని అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహణకు కృషి : ఎంపీ కేశినేని చిన్ని



అమరావతి : ఏపీ రాజధాని అమరావతిలో 2027లో నేషనల్ గేమ్స్ నిర్వహణలకు కృషి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా విజయవాడంలో వాకర్ అసోసియేషన్ సభ్యులు కేశినేనిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో క్రికెట్ స్టేడియాన్ని ఆరు నెలల్లో ప్రారంభిస్తామని, విజయవాడలో క్రికెట్ అకాడమీ స్థాపనకు కృషి చేస్తానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధితో పాటు , అమరావతి, విజయవాడ అభివృద్ధికి పాడుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు కన్నీళ్లు ఆగేవి కాదు..

# ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్ని: రష్మిక



చిన్న సినిమాలతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక అనతికాలంలోనే టాప్ హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. 'పుష్ప'తో నేషనల్ క్రష్‌గా ఎదిగింది. అయితే ఈ స్టేజీకి అంత ఈజీగా రాలేదని చెబుతున్నది ఈ కన్నడ సౌందర్యం.'హీరోయిన్ అవకాశం కోసం ఎన్నో ఆడిషన్స్ ఇచ్చాను. సుమారు 25 వరకు ఆడిషన్స్‌కు వెళ్లానేమో! అన్నిటిలోనూ రిజెక్ట్ చేసేవారు. నా నటనపై వాళ్లకు ఎప్పుడూ అనుమానం ఉండేది. దాన్నే నేను తట్టుకోలేక పోయేదాన్ని. సెలెక్ట్ కాలేదని తెలిసిన తర్వాత కన్నీళ్లు ఆగేవి కాదు. ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్ని. ఓ సినిమా కోసం చాలాసార్లు ఆడిషన్ చేశారు. చివరికి సెలెక్ట్ అయ్యాను. మూడు నెలలపాటు ఆ సినిమాకు సంబంధించిన వర్క్‌షాప్స్ జరిగాయి. ఇంత కష్టపడ్డ తర్వాత ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయింది. ఇలా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. నన్ను నేను మెరుగుపర్చుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నా' అని చెప్పుకొచ్చింది రష్మిక. ప్రస్తుతం ఈ బ్యూటీ 'పుష్ప: ది రూల్', విక్కీ కౌశల్ నటిస్తున్న 'చవ్వా', సల్మాన్ ఖాన్ 'సికిందర్', శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' సినిమాల్లో నటిస్తున్నది.

# దిల్‌రాజు సెటైర్ వేశాడు..

## అర్థం చేసుకోండి!



దిల్‌రాజు ఒకప్పుడు వరుస చిత్రాల విజయాలతో నిర్మాతగా తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్నారు ఆయన. దిల్, ఆర్య, బొమ్మరిల్లు, కొత్త బంగారులోకం, బలగం వంటి తన బ్రాండ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాయి. ఇప్పుడు ఇప్పుడు దిల్ రాజు జోరు తగ్గింది. సినిమాల నిర్మాణం కూడా తగ్గించాడు. ప్రస్తుతం నిర్మాణ వ్యయాలు పెరిగిపోవడం, ఆడియన్స్ ఓటీటీకి అలవాటుపడటంతో.. ఒక వైపు సినిమాల నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూటర్‌గా కూడా రాజు ఇంతకు ముందుతో పోలిస్తే సినిమాలు తగ్గించారు. ప్రస్తుతం ఆయన నితిన్‌తో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు చిత్రంతో పాటు రామ్‌చరణ్ హీరోగా తమిళ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ అనే భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. దీనితో పాటు సుహాస్‌తో జనక అయితే గనక అనే సినిమాతో పాటు ఆకాశం దాటి వస్తావా అనే రెండు చిన్న సినిమాలు కూడా ఆయన బ్యానర్‌లో నిర్మాణంలో వున్నాయి. అయితే ప్రస్తుతం సినీ పరిశ్రమలో వున్న పరిస్థితుల దృష్ట్యా సినిమా నిర్మాణ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు దిల్‌రాజు. అయితే ఇటీవల ఆయన రేవు అనే చిన్నసినిమా ట్రయిలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. మొదట్నుంచీ కూడా సినిమా రివ్యూలపై కామెంట్స్ చేసే దిల్‌రాజు.. ఈ ఫంక్షన్‌లో పలు కామెంట్స్ చేశాడు. రేవు సినిమా నిర్మాణంలో ఇన్‌వాల్వ్ అయ్యి, ప్రొడక్షన్ చూసుకుంటున్న ఇద్దరూ జర్నలిస్టులు.. మా సినిమాలు విడుదల అయినప్పుడు రేటింగ్స్ ఇస్తూ రివ్యూ రాసేవాళ్లు.. ఇప్పుడు త్వరలోనే ఈ సినిమా విడుదల కాబోతుంది. నేను ఇప్పుడూ వీళ్ల రేవు సినిమా చూసి రివ్యూ చెబుతాను అని వ్యాఖ్యానించాడు. సినిమా నిర్మాణం,దర్శకత్వం అంటే అంత ఈజీగా కాదు. ఎవరైనా ఇందులోకి దిగితే తెలుస్తుంది మీరు సినిమాలు చూసి రేటింగ్‌లు ఇచ్చే తేల్చేశారు కదా.. మీ జడ్జిమెంట్ ఎలా వుందో%% మీ సినిమా చూసి నేను చెబుతాను అంటూ ఇన్ డైరెక్ట్‌గా ఈ కామెంట్స్ చేశాడు దిల్‌రాజు.. అయితే సినిమా యూనిట్ మాత్రం దిల్‌రాజు తమ సినిమా చూసిన రివ్యూ చెబుతానని అనడం పాజిటివ్‌గానే తీసుకుంది..

## ఖాన్‌లు, కపూర్‌లతో సినిమాలు

# అందుకే చేయను : కంగనా రనౌత్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది నవంబరు 24న విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత జూన్ 14న విడుదల చేయానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ క్రమంలోనే కంగనా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం హిమచల్ ప్రదేశ్ 'మండి' నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటి చేసి గెలవడంతో రాజకీయల్లో బిజీ అయ్యి ఈ సినిమా మళ్లీ వాయిదా పడింది.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 06న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే తాను ఎందుకు ఖాన్‌లు, కపూర్‌లతో సినిమాలు చేయనో వెల్లడించింది. షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, ఆమీర్ ఖాన్‌లా సినిమాల నుంచి నాకు అవకాశం వచ్చినప్పుడు నేను రిజెక్ట్ చేశాను. అందరూ ఖాన్‌లతో నాకు మంచి రిలేషన్ ఉంది. వాళు నాతో ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదు. అయితే నాతో తప్పుగా ప్రవర్తించిన నటులు చాలా ఉన్నారు. అందులో ఖాన్స్ లేరు. కానీ నేను వారి చిత్రాలకు నో చెప్పాను, ఎందుకంటే వారి చిత్రాలలో హీరోయిన్ రెండు సన్నివేశాలతో అలాగే ఒక పాటలో కనిపించి వెళుతుంది. కాబట్టి నేను అలా చేయకూడదని నిర్ణయించుకున్నాను. ఖాన్‌లతో పనిచేయకుండా ఏ లిస్ట్‌లో ఉన్న నటిగా నేను గుర్తింపు తెచ్చుకోవాలి

అనుకున్నాను అందుకే నటించలేదు. నా తర్వాత ఇండస్ట్రీకు వచ్చే మహిళల కోసం నా వంతు కృషి చేయాలని నేను కోరుకున్నాను అందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాను. అండ్ మీ దగ్గర ప్రతిభ లేకపోతే ఏ ఖాన్ ఏం చేయలేడు. ఏ అక్షయ్ కుమార్ ఏం చేయలేడు. ఏ కపూర్ మిమ్మల్ని సక్సెస్ చేయలేడు. నేను అందుకే ఖాన్‌లతో పాటు రణబీర్ కపూర్ సినిమాలకు నో చెప్పాను, అక్షయ్ కుమార్ సినిమాలకు నో చెప్పాను. ఒక హీరో మాత్రమే హీరోయిన్‌ని సక్సెస్ చేయగలడనే ప్రోటోటైప్‌గా నేను ఉండాలనుకోలేదు. మీరు మీ స్వంతంగా కూడా విజయం సాధించగలరు. దానికి ఉదాహరణ నేనే అంటూ కంగనా చెప్పుకొచ్చింది.

## సుడిగాలి సుధీర్ 'గోట్' నుంచి

# సెకండ్ సింగిల్ రిలీజ్

ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తుంది.

ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం చిత్రం చిత్రీకరణ దశలో వుంది. కాగా ఇటీవల ఈచిత్రం నుంచి విడుదలైన అయ్యో పాపం సారూ.. అనే ఓ బ్యూటిఫుల్ లిరికల్ వీడియో చార్ట్‌బస్టర్‌గా నిలిచి శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి హీరో ఇంట్రడక్షన్ సాంగ్‌గా.. హీరో క్యారెక్టర్ గురించి చెప్పే 'బాసే హే నీలా వుండే లక్కు మాకే లేదురా.. సెలబ్రిటీ నీకన్న ఎవడురా' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్.ప్రముఖ గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. హీరో సుధీర్‌పై చిత్రీకరించిన ఈ పాటను ఇటీవల పుష్ప.. పుష్ప.. పుష్పరాజ్ అంటూ పుష్ప-2లోని టైటిల్ సాంగ్‌ని పాడి పాపులరైన దీపక్ బ్లూ ఈ పాటను ఆలపించడం విశేషం. కొరియోగ్రాఫర్ జీతు మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ మూమెంట్స్‌ను అందించారు. వినసొంపైన బాణీలతో, క్యాచీ పదాలతో అందర్ని ఆకట్టుకునే విధంగా వుంది.

## ఆసుపత్రిలో చేరిన

# మోహన్ లాల్..

## ఆందోళనలో ఫ్యాన్స్



మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఆయన కొచ్చిలోని అమృత ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారులే స్వయంగా వెల్లడించారు. వైరల్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మోహన్ లాల్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేవరకు 5 రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించారు. సినిమా షూటింగ్‌లకు కొన్నిరోజులు విరామం ఇవ్వడంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో తిరగాలని వైద్యులు తెలిపారు .ఇక మోహన్‌లాల్ ఆస్పత్రిలో చేరినట్లు వార్త తెలుసుకున్న ఆయన అభిమానులు ఆందోళనకు గురవడంతో పాటు ఆసుపత్రికి తరలివచ్చారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# టీటీడీ ఫైల్స్ దగ్ధం..

# ప్రమాదవశాత్తు జరిగిందా.?

## కుట్ర కోణం దాగిఉందా.?

**- తితిదే ఇంజినీరింగ్ విభాగంలో కాలిన దస్త్రాలు**

**- కుట్రకోణంపై అనుమానాలు, కేసు నమోదు**





**నెల్లూరు బ్యూరో(ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల దగ్ధం వ్యవహారం కంటిన్యూ అవుతోంది. తాజాగా అధ్యాత్మిక నగరం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం భవనంలో ఫైల్స్ కాలి బూడిద అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల దగ్ధం వ్యవహారం కంటిన్యూ అవుతోంది. తాజాగా అధ్యాత్మిక నగరం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం భవనంలో ఫైల్స్ కాలి బూడిద అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఫైల్స్ దగ్ధం కేసు మరవక ముందే అదే జిల్లాలో మరో ఫైల్స్ ఫైర్ కేసు కలకలం రేపుతోంది. తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనంలో ఫైల్స్ దగ్ధం కావడంపై అధికారులు అనుమానిస్తున్నారు. టీటీడీ పరిపాలన భవనంలోని ఫస్ట్ ఫ్లోర్ లోని ఇంజనీరింగ్ విభాగంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఘటన జరిగింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునే లోపు మంటలను సిబ్బందే ఆర్పి వేశారు. పూజ కోసం వెలిగించిన దీపం వల్ల అగ్ని ప్రమాదం జరిగినట్లు సిబ్బంది చెబుతున్నారు. అగ్నిప్రమాదం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే టీటీడీలో జరిగిన ఇంజనీరింగ్ పనులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న సమయంలో అదే సెక్షన్ లోని ఫైల్స్ అగ్ని ప్రమాదానికి గురికావడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అగ్ని ప్రమాదంపై టీటీడీ ఉన్నతాధికారులకు కూడా ఆలస్యంగా తెలియడంతో రాత్రి 9 గంటల సమయంలో అగ్ని ప్రమాద ఘటనను పరిశీలించారు టీటీడీ చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు. డీఈ ఛాంబర్‌లో పాక్షిక అగ్నిప్రమాదం జరిగిందని చెప్పారు. అయితే కాలిపోయిన ఫైల్స్ ఇప్పటికే ఈ-ఫైలింగ్ చేసిన ఫైల్స్‌గా గుర్తించామని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామన్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న స్థానిక ఆలయాల ఫైల్స్ గా గుర్తించినట్లు సీవీఎస్ఓ చెప్పారు. లోకల్ టెంపుల్స్ ఆవరణలో జరిగిన రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ఫైల్స్ పాక్షికంగా దగ్ధమయ్యాయని, పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతుందని టీటీడీ సీవీఎస్ఓ శ్రీధర్ వివరించారు. మరోవైపు, అసిస్టెంట్ ఇంజినీర్ భాస్కర్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తూ జరిగిందా? కుట్ర కోణం ఏమైనా ఉందా? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. తితిదే పరిపాలనా భవనంలోని డీఈఈ కార్యాలయంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదం అనుమానాలకు తావిస్తోంది. తితిదేలో అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. తితిదే పరిపాలనా భవనంలోని డీఈఈ కార్యాలయంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదం అనుమానాలకు తావిస్తోంది. తితిదేలో అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ అధికారులు ఇంజినీరింగ్ విభాగం అధికారులకు నోటీసులిచ్చి వివరణ కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో అగ్నిప్రమాదం.. దస్త్రాలు దగ్ధం కావడం చర్చనీయాంశంగా మారింది. వైకాపా హయాంలో రహదారులు, ఇంజినీరింగ్ పనుల పేరుతో పెద్దఎత్తున నిధులు పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. వీటన్నింటిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేయిస్తోంది. తిరుపతిలోని తితిదే పరిపాలన భవనం మొదటి అంతస్తు ఐదో నంబరు గదిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ విభాగం కొనసాగుతోంది. ఇక్కడ బైపాస్ సర్కిల్ పరిధిలోని నారాయణవనం, నాగలాపురంతోపాటు 13 ఆలయాల దస్త్రాలు ఉన్నాయి. మధ్యాహ్నం డీఈఈ భాస్కర్ కార్యాలయానికి భోజన విరామ సమయంలో సిబ్బంది తలుపులు మూసేశారు. ఉద్యోగి నాగార్జున పక హాలో భోజనం చేస్తుండగా గది నుంచి పొగలు రావడంతో కంట్రోల్ రూమ్కు సమాచారం ఇచ్చారు. తితిదే అగ్నిమాపక, విజిలెన్స్, విద్యుత్ సిబ్బంది అక్కడికిచేరుకుని తలుపులు తీసి మంటలను అదుపులోకితెచ్చారు. అప్పటికే పలు దస్త్రాలు దగ్ధమయ్యాయి. అన్ని తలుపులు తీసి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే పలు దస్త్రాలు దగ్ధమయ్యాయి. అన్ని దస్త్రాలకు ఈ-ఫైలింగ్ ఉంటుందని అధికారులు చెబుతున్నా కొన్ని కీలకదస్త్రాలను అసలు ఈ-ఫైలింగ్ ద్వారా నడిపారా, నేరుగా ఆమోదముద్ర వేసి పనులు చేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తగలబడిన కొన్ని దస్త్రాలను బస్తాల్లో వేసుకుని గుట్టుచప్పుడు కాకుండా తరలించారన్న ఆరోపణలు లేకపోలేదు. దీపం కిందపడి ఘటన జరిగినట్లు అధికారులు చెబుతుండగా అందులో వాస్తవమెంత.. కుట్రకోణం ఉందా అనే విషయం విచారణలో తేలాల్సి ఉంది. డీఎస్పీ వెంకటనారాయణ, సీఐ మహేశ్వరరెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. డీఈఈ భాస్కర్ ఇ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



**- విచారణ చేస్తున్నాం: శ్రీధర్ సీవీఎస్ వో, తితిదే**

ఘటన జరిగిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాం. దర్యాప్తు జరుగుతోంది. ఎన్ని దస్త్రాలు ఉండాలి, ఎన్ని పూర్తిగా దగ్ధమయ్యాయి, పాక్షికంగా దగ్ధమైనవి ఎన్ని అనే వివరాలు సేకరించాలని సీఈకి స్పష్టం చేశాం. విచారణ తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని తెలిపారు.

**- తితిదే ఇంజనీరింగ్ విభాగంలో అగ్నిప్రమాదంపై ఎన్నో అనుమానాలు:**
**-తిరుపతిఎమ్మెల్యే శ్రీనివాసులు**

తితిదే పరిపాలన భవనంలోని ఇంజినీరింగ్ విభాగంలో అగ్ని ప్రమాదం జరగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూమదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం ఘటనను మరువకముందే తితిదే కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరగడం అనుమానం కలిగిస్తోందన్నారు. ఇటీవల తితిదే ఇంజినీరింగ్ విభాగంలోని పలువురికి విజిలెన్స్ అధికారులు తాకీదులు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన. అంతలోనే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం వెనక కారణాలపై లోతుగా ఆరా తీయాల్సిన అవసరముందన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చాలా సీరియస్గా ఉన్నారని చెప్పారు. పోలీసు దర్యాప్తులో నిజానిజాలు వెలువడుతాయని, తప్పు చేసిన వాళ్లకు చట్టపరంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

## అధికారంలోకి రాగానే ఎయిర్‌పోర్ట్ పేరు మారుస్తాం

**- తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు పేరు పెడతాం**

**- సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నూతన సెక్రటేరియట్ ముందు మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ చర్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకోవటాన్ని తప్పుబట్టారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ స్థలంలో పెడుతున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. తాము 2014లో అధికారంలోకి వచ్చినా రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టు పేరు మార్చలేదని చెప్పారు. కానీ పేరు మార్చాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు అర్థమవుతుందోని తాము మళ్లీ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ పేరు తొలగిస్తామన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు లేదా ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. కేటీఆర్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని కొందరు వ్యతిరేకిస్తే మరికొందరు సపోర్ట్ చేస్తున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రతిపక్షాలు అభ్యంతరం చెబుతున్నా కాంగ్రెస్ మాత్రం వెనక్కి తగ్గేలా కనిపించటం లేదు. ఇప్పటికే సెక్రటేరియట్ ముందు కేటాయించిన స్థలంలోకి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసుకొచ్చి పెట్టారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదతరులు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ నెల 20న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోనియా గాంధీ లేదా రాహుల్ గాంధీ ప్రారంభించనున్నట్లు సమాచారం. ఒకవేళ కాంగ్రెస్ అగ్రనేతలు రాని పక్షంలో సీఎం రేవంత్ విగ్రహాన్ని ఆవిష్కరించే ఛాన్స్ ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడించారు.




# కొత్త రకం మందుకావాల బాబు,

# మా ఇంటికి రండి



- ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాలతో నగరంలో తనిఖీలు
- శనివారం రాత్రి 10 నుంచి 12 వరకు 12 పబ్‌లను టార్గెట్ చేసిన ఎక్సైజ్ అధికారులు
- మందుబాబులకు రకరకాల మద్యం బాటిల్స్ సరఫరా చేస్తున్న రఘునాథ్ రెడ్డి (ప్రభుత్వ ఉద్యోగి).
- అనుమానీతున్ని అదుపులోకి తీసుకుంటే బైర్లు కమ్మే నిజాలు.
- ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేస్తే 100 విదేశీ మద్యం బాటిల్స్ లభ్యం.





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో గంజాయి కోకెన్ స్ట్రెయిన్, డ్రగ్స్, హాష్ ఆయిల్,అక్రమ విదేశీ మద్యం పై స్పెషల్ ఫోకస్ తో దుకుడు పెంచింది. నగరంలో ఏదో ఓ మూల కోట్లల్లో విలువైన గంజాయి,డ్రగ్స్పట్టుపడుతున్న విషయం విదితమే. అంతరాష్ట్ర ముఠా కొత్త కొత్త ఆలోచనలతో సిటిలో ప్రవేసిస్తుంటే, వారికి ఆధునిక పరిజ్ఞానంతో చెక్ పెడుతున్న తెలంగాణ పోలీసులు. ఈ నేపధ్యంలో మొన్న సాయంత్రం ఐదు గంటలకు సఫిల్ గూడ రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానితంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆలోచనకు అందని విషయాలు వెలుగులోకి వచ్చాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎక్సైజ్ అధికారులు నవీన్ కుమార్, జిల్లా ప్రొబేషనరీ అండ్ ఎక్సైజ్ ఆఫిసర్, ముకుంద రెడ్డి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేతృత్వంలో ఎక్సైజ్ మల్కాజిగిరి, టాస్కోర్స్ బృందాలు కలిసి తనిఖీలు నిర్వహించగా సడిమెల.హరికృష్ణ తండ్రి ప్రభాకర్, వయస్సు 46 వృత్తి ప్రభుత్వ ఉద్యోగిగా తేల్చిన అధికారులు.హరికృష్ణ నుంచి సుమారు కర్ణాటక రాష్ట్రానికి చెందిన పది మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే అధికారులు తన దైన శైలిలో విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది. ఇసిఐఎల్ కి చెందిన కందాడి.రఘునాథ్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి, వయస్సు:50 వృత్తి ప్రభుత్వ ఉద్యోగి.సార్ గారికి ఓ పాడు అలవాటు ఉంది,అది ఏమిటంటే దేశంలో ఉన్న పలు రాష్ట్రాల్లో విహార యాత్రలకు వెళ్ళి వచ్చేటప్పుడు మద్యం బాటిల్స్ తెచ్చుకునే అలవాటు అయ్యాగారికి ఉందని పోలీసుల విచారణలో వెల్లడైంది.అలా సేకరించిన ఆల్కహాల్ బాటిల్స్ అధిక ధరలకు తెలిసిన వాళ్లకు విక్రయిస్తున్నారు.ఆయన ఇంట్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించగా సుమారు వంద మద్యం బాటిల్స్ రకరకాల పేర్లతో కలిగి ఉన్నాయి.ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొని వచ్చిన బాటిల్స్ కి ఎలాంటి సుంకం చెల్లించలేదు.అసలు అత్యధికంగా మద్యం నిల్వలు అక్రమ వ్యాపారం, ట్యాక్స్ పే చేయకపోవడం.సిఐ భరత్ భూషణ్, ప్రొబేషనరీ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ జి.చంద్రశేఖర్, ఎస్సై.కుమారస్వామి, సంధ్యారాణి సిబ్బందితో నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన పది మద్యం బాటిల్స్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన మరిన్ని మద్యం బాటిల్స్ ని స్వాధీనం చేసుకున్నారు. లోతుగా విచారించగా రఘునాథ్ రెడ్డి కొంతకాలంగా ఈ చీకటి వ్యాపారం చేస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం యూ/ఎస్:35(3) బీఎన్ఎస్ఎస్ 2023 ప్రకారం నోటీసులు జారీ చేసిన అధికారులు. జూబ్లీహిల్స్ లో తనిఖీలు: నగరంలో విచ్చలవిడిగా పబ్ సంస్కృతి పెరిగిపోయింది. ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి సూచనలకు మేరకు మొన్న శనివారం రాత్రి 10 నుంచి 12 వరకు 12 పబ్ లను టార్గెట్ చేసిన ఎక్సైజ్ అధికారులు.పబ్లో అనుమానితుల పై స్పాట్ డ్రగ్ టెస్టింగ్ కిట్ తో పరీక్షలు నిర్వహించారు.డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ డ్రైవ్ లో భాగంగా ఇటువంటి తనిఖీలు మరిన్ని జరుగుతాయాంటున్న అధికారులు.కస్టమర్లను క్షుణ్ణంగా పరిశీలించి తరువాత లోపటికి అనుమతించాలని, అదిగాక పబ్ సిబ్బంది ఎవరైనా డ్రగ్ సంబంధిత నేరాలకు పాల్పడితే ఆ పబ్ లైసెన్స్ రద్దు చేయపడుతాయని ఎక్సైజ్ సిఐ.వాసుదేవరావు పబ్ నిర్వాహుకులను హెచ్చరించారు.అలాగే ఎక్సైజ్ అధికారుల నిఘా నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. బాలానగర్లో పెడ్లర్ అరెస్టు: విశ్వసనీయ సమాచారంతో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీకాకుళనికి చెందిన అంతరాష్ట్ర పెడ్లరయిన సాయి అలియాస్ సింహాచలం ఏసిద్దార్థ వయస్సు:27 ను టిజిఏఎన్బీ , బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో శ్రీకాకుళంకు చెందిన సింహాచలం బాలానగర్ పీఎస్ పరిధిలో ఉన్న పద్మారావుపనగర్ లో ఉంటూ హాష్ ఆయిల్ దందా నిర్వహిస్తున్న సమాచారంతో దాడులు నిర్వహించారు. ఆంధ్రరాష్టానికి చెందిన హరిష్ అనే వ్యక్తి నుండి హాషిష్ ఆయిల్ తెప్పించి నగరంలో విక్రయిస్తున్నారని సమాచారంతో నిందుతున్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి దగ్గర నుంచి హాష్ ఆయిల్ (258 బాటిల్స్) 1291 గ్రాముల స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు పది లక్షల 33 వేల వరకు ఉంటుందని అంచనా. అదిగాక సింహాచలం నుంచి కొనుగోలు చేస్తున్న మరో నలుగురు యువకులను సైతం అరెస్టు చేసిన పోలీసులు.మరో 4 రు పరారీలో ఉన్నారని వారిని త్వరలో అరెస్టు చేస్తామని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588